


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 5 ఏప్రిల్ 2025 16 పేజీలు


# పడకేసిన మున్సిపల్ అభివృద్ధి పనులు





- పనులపై అలసత్వం.. ఆగిన పనులు
- ఇష్టారాజ్యంగా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం
- పర్యవేక్షణ కరువు.. ప్రజలు పరేషాన్
- ఇబ్బందుల్లో రాయికల్ పట్టణ ప్రజలు
- పనులు పూర్తి చేయించాలని ప్రజల వినతి

సూర్య రాయికల్

రాయికల్ మున్సిపల్ పట్టణంలో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల, గుత్తేదారుల నిర్లక్ష్యం వల్ల పట్టణ ప్రగతి పడకేసింది.పాలక వర్గం పదవి కాలం ముగిసి పోవడంతో పట్టణ ప్రగతి కొనసా...గుతూనే ఉంది. లక్షలు వెచ్చించి నిర్మించిన రోడ్లు,మురికి కాలువలు అస్తవ్యస్తంగా, అసంపూర్తిగా నాణ్యత ప్రమాణాలు పాటించక నిర్మాణాలు చేపట్టడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. పట్టణ ప్రగతి పర్యవేక్షణ లోపంతో, సరైన ప్రమాణాలు పాటించక పోవడంతో ప్రజల కష్టాలు అన్నీ,ఇన్ని కావు. 2లో

## రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి





రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైద రాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారిలతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80% వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక (మిగతా 2లో)

## వినూత్నంగా పొడి చెత్త కొనుగోలుకు మున్సిపాలిటీ శ్రీకారం

- చెత్త కిలోకి 7 రూపాయలు ప్రజలకు అందజేత

సూర్య, హుజురాబాద్.

పర్యావరణాన్ని కాపాడడానికి, ప్రజల్లో చైతన్యం తీసుకొని రావడానికి, సామాజిక బాధ్యతను వారిలో కలిగింప జేసి హుజురాబాద్ మునిసిపాలిటీని స్వచ్ఛ హుజురాబాద్ గా తీర్చిదిద్దేందుకు హుజురాబాద్ మున్సిపాలిటీ ఒక వినూత్న కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టింది. ఎందుకు అక్కరకు రాదనుకున్న చెత్తను, ఎక్కడపడితే అక్కడ పారబోయకుండా ప్రజలు జాగ్రత్తగా ఒక సంచిలో దాచిపెట్టి ప్రతి మొదటి శుక్రవారం మూడవ శుక్ర వారం మున్సిపాలిటీలోనీ పొడి చెత్త సేకరణ కేంద్రానికి తీసుకుని వస్తే కిలోల చొప్పున (మిగతా 2లో)







## అపర భద్రాద్రిలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

8లో

- ఈనెల 4 నుండి 16 వరకు కొనసాగనున్న ఉత్సవాలు
- బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న భక్తజనం
- ఉత్సవమూర్తుల బాహ్య మందిర ప్రవేశంతో మొదలైన ఉత్సవాలు
- 6న సీతారాముల కల్యాణ మహోత్సవం
- భద్రాచలం తర్వాత రాష్ట్రంలో రెండవ అతిపెద్ద పుణ్యక్షేత్రం
- స్వయంభుగా వెలసిన రాములోరు
- చారిత్రక ఆనవాళ్లు కలిగిన ప్రదేశం

సూర్య, ఇల్లందకుంట




## ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి

- గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలి
- గాగిరెడ్డిపల్లే పాదయాత్రలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

2లో

సూర్య చిగురు మామిడి



# పడకేసిన మున్సిపల్ పట్టణ అభివృద్ధి పనులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ పట్టణం గా ఏర్పడిన నుండి పట్టణ ప్రగతి నేటికీ కొనసా.... గుతునే ఉంది. పట్టణంలో దాదాపు 18 వేలకు పైగా జనాభా,12 వార్డు లతో కలిసి ఉంది. కొత్తగా మున్సిపల్‌గా ఏర్పడిన నుండి పట్టణంలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.కాగా గత యేడాది నుండి పలు వార్డులలో చేపడుతున్న అభివృద్ధి పనులపై అధికారుల అజమాయిషీ కరువవ్వడం, గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడ ంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. పలు కాలనీలో ఇటీవల నిర్మిస్తున్న మురికి కాలు వలు సిసి రోడ్లు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించక పోగా, ఇస్తారాజ్యంగ నిర్మాణాలు చేపడుతూ అస్తవ్యస్త ంగా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు పనులు చేపట్టాల్సిన గుత్తేదారులు తమ ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిబంధనలకు విరు ద్ధంగా నిర్మాణాలు చేపడుతూ అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి.పలు కాలనీలలో ప్రజలకు సౌకర్యవ ంతంగా నిర్మించాల్సిన మురికి కాలువలు సరైన ప్రమాణాలు పాటించక నిర్మాణాలు చేపట్ట డం తో,తమ స్వంత డబ్బులు లక్షల్లో వెచ్చించి మళ్ళీ వాటి పై నిర్మాణాలు చేపడుతున్నామని, పలు కాలనీలలో డ్రైనేజీలపై మినీ వంతెనలు నిర్మించక పోవడంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పట్టణ ప్రజలు వాపోతున్నారు.

**కల్వర్టు లు లేని కాలువలు..సైడ్ బర్మ్ లేని రోడ్లు**

పట్టణంలో లక్షలు వెచ్చించి నిర్మాణాలు చేపడుతున్న మురికి కాలువలు,సి సి రోడ్లు ఇష్టారాజ్యంగా నిర్మించి వదిలేయడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.రోడ్లకు అడ్డంగా మురికి కాలువలు నిర్మించి కల్వర్టులు నిర్మాణం చేయక పోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే పలు కాలనీలలో నిర్మించిన సీసీ రోడ్ల పక్కన సైడ్ బర్మ్ (మట్టి నింపక పోవడం) పనులు చేపట్టకపో వడంతో కాలనీ ప్రజలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నామని పిల్లలు వృద్ధులు పలుమార్లు ప్రమాదాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతు న్నామని పట్టణవాసులు వాపోతున్నారు. పట్టణం లోని ముఖ్యంగా 2 వ వార్డు,నాలుగో వార్డు,1 వార్డులలో సమస్యలు తీవ్రతరంగా ఉండగా ,మిగతా వార్డులలో సైతం అసంపూర్తి అభివృద్ధి పనులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఏ వార్డులలో నిర్మించిన మురికి కాలువ అయిన సరైన ప్రమాణాలు ఎత్తు, పొడవు, వెడల్పు ప్రమాణాలు పాటించక పోవడంతో చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు నిష్ప్రయోజనంగా మారాయని పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొంటున్నారు.కాలువల మీద కల్వర్టులు నిర్మించకపోవడం,రోడ్ల పక్కన మట్టి పోయక పోవడం,రోడ్ల సముదాయాలను, కూడళ్లను కలపకపోవడం,ఇండ్ల ముందర మురికి కాలువల ఎత్తు,వెడల్పు వంటి సరైన ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టకపోవడంతో ప్రజలు నిత్యం సమస్యలతో సహవాసం చేస్తున్నారు. గుత్తేదారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రజల నుండి తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని పలువురు మాజీ కౌన్సిలర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సి పల్ పట్టణ జిల్లా ప్రత్యేక అధికారులు పట్టణ అభివృద్ధి పనులపై దృష్టి సారించి ప్రమాణాలు పాటించని గుత్తేదారులపై చర్యలు తీసుకుని, సంపూర్తిగా నిలిచి ఉన్న పనులను, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతు న్నారు. ఇట్టి విషయం పై "సూర్య" ప్రతినిధి మున్సిపల్ కమిషనర్ టీ. మనోహర్ ను వివరణ కోరగా వార్డులలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సమస్యాత్మకంగా ఉన్న కాలనీలను సందర్శించి పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్య లు చేపడు తామని అన్నారు.ప్రమాణాలు పాటించ కుండా నిబంధనలకు వ్యతిరేకంగా మురికి కాలు వలు, రోడ్లు నిర్మాణాలు చేపడితే సంబంధిత గుత్తే దారు లపై చర్యలు తీసుకోవడం జరుగు తుంద`ని,అట్టి పనుల బిల్లులు నిలిపి వేస్తామని, పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారిపై శాఖా పరమైన చర్యలు చేపడుతామని తెలిపారు.

# వినూత్నంగా పొడి చెత్త కొనుగోలుకు మున్సిపాలిటీ శ్రీకారం

(మొదటి పేజి తరువాయి)

కొనుగోలు చేసి కిలోకి ఏడు రూపాయలు అందించడానికి ఏర్పాటు చేశారు. సామాజికంగా ఎంతో ప్రయోజనకరమైన ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో అవగాహన పెంచుతూ పట్టణంలో పరిశుభ్రత పెరిగేందుకు వ్యాధుల వ్యాప్తి తగ్గేందుకు ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కేంసారపు సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తో పాటు వివిధ ఉద్యోగులు సిబ్బంది అంగన్వాడీ టీచర్లు తమ ఇళ్ల నుండి సంచులలో పొడి చెత్తను తీసుకొని వచ్చి పొడి చెత్త సేకరణ కేంద్రంలో అందజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు ప్రజలు ఉద్యోగులు ఇతరులు తెచ్చిన పొడి చెత్తను జోకి కిలోకి ఏడు రూపాయల చొప్పున వారికి డబ్బులు అందజేశారు.

**- "స్వయంగా పొడి చెత్త తెచ్చిన కమిషనర్**

పారిశుద్ధ్యం కాపాడేందుకు రూపొందించిన పొడి చెత్త సేకరణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే%శీ%సారపు సమ్మయ్య ఇతరులకు ఆదర్శంగా ఉండేందుకు తన ఇంటి నుండి 7 కిలోల చెత్తను సంచులలో తీసుకొని వచ్చి మున్సిపల్ కి అప్పజెప్పారు. ఆయనతోపాటు మున్సిపల్ సిబ్బంది సుధీర్ అంగన్వాడీ టీచర్లు తమ ఇండ్ల నుండి సంచుల ద్వారా పొడి చెత్తను తీసుకొని వచ్చి సేకరణ కేంద్రంలో ఇచ్చి డబ్బులు తీసుకున్నారు. అనంతరం కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.... ప్రజలు ఎవరూ కూడా తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో వృధాగా చెత్తను పారవేయకూడదని, ఎప్పటి చెత్తను అప్పుడు ఒక సంచిలో ఉంచి నెలలో రెండుసార్లు ఒకటవ మూడవ శుక్రవారం రోజున మున్సిపల్ కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల్లో చెత్త సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అనే తెలిపారు. దీనివల్ల పట్టణంలో ఎవరు కూడా చెత్తను కాల్వల్లో ఇతర ప్రాంతాల్లో వేయడం జరగదని దీనివల్ల పర్యావరణం బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ భూపాల్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు సిడిపిఓ సుగుణ అంగన్వాడీ టీచర్లు సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్, ఉప్పు శ్రీనివాస్ పటేల్ తులసి లక్ష్మణమూర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరాల రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో పాదయాత్ర నిర్వహిం చారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు తూర్పు పొడుస్తూ రాజ్యాంగాన్ని అపహాయం చేసే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వ్యవహరిస్తుందని రాష్ట్ర రవాణా బీజేపీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.తెల్ల దొరల నుండి అహింస పద్ధతిలో పోరాడి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ మన అందరికీస్ఫూర్తి ప్రదాత అని,భారతదేశ ప్రజలకు ఏం ఇబ్బంది కలగకుండా ఉండడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు స్వాతంత్ర ఫలాలు అందాలంటే రాజ్యాంగం రక్షించబడాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీని స్మరించుకుంటూ జై బాపు, రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఎస్సీ వర్గీకరణ చేసాం,బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. నవాబుపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మండల ఇన్చార్జ్ గడ్డం విలాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,వంగర మల్లేశం, మాజీసింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,నరాల రాజయ్య,పూదరి వేణు గౌడ్,వడియాల సుధాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందేమేకల పరుశం ాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,మాజీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి,అందే సురేష్,బోయిని నరేష్,బోయిని వంశీకృష్ణ,గట్టు ప్రశాంత్,పోటు మల్లారెడ్డి,బొమ్మగాని పరశురాములు,కలవల రాజేశ్వర్ రెడ్డి,దారవేణి మొండయ్య, దయ్యాల సమ్మయ్య, బొమ్మగాని వెంకటేశం,కొక్కిస రాజు,సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బొమ్మగాని రాజు గౌడ్,గట్టు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలి

(మొదటి పేజి తరువాయి)

జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతోందని, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణా పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం భద్రాచలం వస్తారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి తెలిపారు.జిల్లా స్థాయిలో సైతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు.సన్న రకం బియ్యం సరఫరా పై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా ప్రచారం కల్పించాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు.నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.

# 6 యేండ్ల లోపు వారిని అంగన్వాడీల్లో చేర్పించాలి

**- మహిళలందరికీ వైద్య పరీక్షలు పరీక్షలు పూర్తి చేయాలి**

**- శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు.తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్‌తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు.ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పర్లపెల్లి గ్రామంలోని మహిళలందరూ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఇదివరకే ఈ గ్రామంలో రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించామని, వచ్చే నెలలో మరో సారి క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేసే ఈ క్యాంపును నూరు శాతం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ఇక్కడ ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, సేవల గురించి శుక్రవారం సభలో తెలియజేస్తామని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఈ సభలో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. శుక్రవారం సభ ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని అన్నారు.అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 5 ఏప్రిల్ 2025




# షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య - ఎస్సి, ఎస్టీ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదు**
**- ఆసుపత్రిలో అత్యధిక ప్రసవాలు విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం**
**- సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శుక్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గితే, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, కుశ్రము నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు ఉదయము మేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఐ.డి.ఓ.సి వద్ద కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. పోలీసు వారిచే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ,సిరిసిల్ల జిల్లాలో 4 వేల 313 ఎకరాలకు సంబంధించి 6029 మంది రైతులు పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోగా 1614 మంది రైతులకు 2860 ఎకరాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పెండింగ్ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన ఎస్టీ రైతులం దరికీ పట్టాలు అందాలని, 10 రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే సంబంధిత అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తామని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించి చేపట్టిన పనులకు 1 కోటి 8 లక్షల నిధులను మంజూరు కోసం సింగరేణికి రాసామని అధికారులు




తెలుపగా, సంబంధిత వివరాలు అందిస్తే సింగరేణి సి.ఎం.డి తో మాట్లాడి ఆ నిధులు వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎస్సీ ఎస్టీ చైర్మన్ హామీ ఇచ్చారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, రోడ్డు భవనాలు, ముఖ్య ప్రణాళిక అధికారి పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో నిధులు పక్క దారి పట్ట వద్దని, ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.సబ్సిడీ కింద ప్రభుత్వం మంజూరు చేసే మొత్తం సద్వినియోగం జరిగి యూనిట్లకు గ్రౌండ్ అయ్యే విధంగా ప్రత్యేక చొరువ చూపాలని అన్నారు. సీ.ఎం.ఓ. కార్యాలయం లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు బాగా పనిచేస్తున్నారని మంచి పేరు ఉందని, ఆ పేరు కాపాడుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఎటువంటి మరణాలు లేకుండా మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ అభినందనలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల రక్షణ కై, కుక్కలు, కోతుల సమస్య పరిష్కారం కోసం కు సోలార్ ప్యానల్ ఫెన్సింగ్ ఏర్పాటు ప్రతిపాదనలు 7 రోజుల్లో సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా కృషి చేస్తామని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై 233 ఫిర్యాదులు రాగా 233 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని, 136 చార్జి షిట్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ శాఖలలో ఎస్సీ,ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నియామకాలలో సైతం 15% ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ కోసం అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల సూచనలు, ఆదేశాలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సభ్యులు వివిధ అంశాలపై కోరిన సమాచారాన్ని, ప్రతిపాదనలను నిర్దిష్ట సమయంలో అందించాలని అన్నారు. ఎస్సీ,స్టడీ సర్కిల్ కోసం భూమి కేటాయింపు చేయడం జరిగిందని, అక్కడ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కొరారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ప్రజల నుండి వారి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ.ఎస్పీ. శేషాద్రిని రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారీ రాధా భాయి, డి.ఎస్పీ. చంద్ర శేఖర్ రెడ్డి,జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50వేల ఆర్థిక సాయం

**- అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రనికి చెందిన నిరుపేద కుటుంబం టేకు శంకర్-పద్మ పూరి గుడిసె గురువారం విద్యుత్ ఘాతుకంతో దగ్ధం కావడంతో ఘటన స్థలాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ" పరిశీలన చేసి ప్రభుత్వం తరుపున 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం ఆ యొక్క చెక్కును బాధిత కుటుంబానికి తహసిల్దార్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బాధిత కుటుబానికి అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కట్ట లచ్చయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, నాయకులు సంభ లక్ష్మీరాజం,మహిపాల్ రెడ్డి, నల్ల మోహన్, పిట్టల రమేష్,నల్గొండ శ్రీనివాస్, నక్క శ్రీకాంత్,వెంకటేశం తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**




విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్, కేరళ మోడల్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులను ప్రభుత్వ విప్ సన్మానించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో విద్యా విధానంలో సమూల మార్పులు తెచ్చినట్లు పేర్కొన్నారు. ఐటిఐలను ఏటీసీలుగా మార్చడం జరిగిందనీ 42 కోట్లతో మన ప్రాంతంలో రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలన ఒక్క టీచర్ ఉద్యోగం నింపలేదని కానీ 15 నెలల ప్రజా ప్రభుత్వంలో 12 వేల పై చీలుకు ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ వేయడం జరిగిందని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.

## రామాలయానికి చంద్రప్రభ వాహనం వితరణ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట కేంద్రంలోని అతి పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి సాయబు గారి రేణుక-నాంపల్లి గౌడ్‌లు రూ.లక్ష 21వేల విలువగల చంద్రప్రభ వాహనాన్ని విరాళంగా సమర్పించారు. చాలాకాలం నుండి రామాలయంలో చంద్రప్రభ వాహనం లోటును ఈ వాహన వితరణ వల్ల తీరిందని ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. అడగగానే స్పందించి చంద్రప్రభ వాహనం వితరణ చేసినందుకు నాంపల్లి గౌడ్ దంపతులకు ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ పాదయాత్ర

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తాడూరు, పాపయ్య పల్లి,గోపాల్ రావు పల్లి గ్రామాలలో మూడవరోజు జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ హాజరై బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజా పాలన జరుపుతుందని ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ళ నర్సింగం గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మునిగల రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం

**- ముదిరాజులను బిసి-డి నుంచి ఏ గ్రూపులో చేర్చాలి**
**- ఓట్లు మావే, సీట్లు మావే ముదిరాజుల కీలక వ్యాఖ్యలు**

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజులు హనుమాన్ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రధాన రహదారి నుండి రాజీవ్ గాంధీ ప్రధాన చౌక్ గుండ మాతృశ్రీ గార్డెన్ వరకు భారీ ర్యాలీ తీసి మాతృశ్రీ గార్డెన్ లో శుక్రవారం రోజున ముదిరాజులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ రాష్ట్ర నాయకులు నీలం మధు, రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, ఎక్స్ విసరీష్ స్టేట్ చైర్మన్ పిట్టల రవీందర్, సీనియర్ హైకోర్టు న్యాయవాది పాండు, బీసీఎఫ్ స్టేట్ కన్వీనర్ చిన్నవేణి రాములు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చుక్కల రాము, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ-డీ జాబితాలో ఉన్న ముదిరాజ్లను బీసీ-ఏ లో చేర్చాలని అన్నారు.అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను సరైన వృత్తిలో గుర్తింపు లేక మోసపోతున్నామని రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తుల పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులో చేర్పించాలని తెలిపారు. ముదిరాజుల బీసీ డీ గ్రూప్‌లో నష్టపోతున్నామని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించుటకు పూనుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజు కుటుంబ సభ్యులు,వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మదీనా మసీదు వద్ద మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ హమీద్, ఎండి హైదర్, ఎండి సలీం,ఎండి ఇమామ్,ఎండి సర్దార్ ఖాన్ మౌలానా,ఎండి గౌసోద్దీన్, మహమూద్ సలీం, జానీ,ఆరిఫ్,చాంద్ మియా, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శనివారం 5 ఏప్రిల్ 2025



# మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో వైబ్రన్స్ 2కె25

## - సంస్కృతి, ప్రతిభ, దేశభక్తికి అద్దం పట్టిన సాంస్కృతిక ఉత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో వార్షిక సాంస్కృతిక మహోత్సవం వైబ్రన్స్ 2కె25 శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రతిభను ప్రతిబింబం చదమే కాకుండా, సంప్రదాయాలకు, దేశభక్తికి అంకితమై ఉండి, వేలాదిమంది ప్రేక్షకులను అలరించింది. ఈ వేడుకలో చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ సంగీతం, శ్లోక స్తుతి ప్రేక్షకులను భావావేశంలో ముంచెత్తింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జనపద నృత్యాలు గ్రామీణ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాయి. దేశాన్ని ప్రేమించే భావనను నింపే ఆర్మీ స్టైల్ నృత్యాలు ప్రేక్షకుల



హృదయాలను హత్తుకున్నాయి.

**- ప్రత్యేక ఆకర్షణలు**

పులి వేషధారణతో, డప్పు చప్పుల మధ్య ఆకట్టుకునే ప్రదర్శన,.పోతరాజు విన్యాసాలతో కూడిన ఎల్లమ్మ నృత్యం ఆధ్యాత్మిక ఉత్సాహానికి ప్రతిరూపం, కొయ గీతాలు, లంబాడి నృత్యాలు గిరిజన జీవన శైలిని ప్రతిబింబించిన అద్భుత ప్రదర్శనలు, వెస్టర్న్ డాన్స్‌లు ఆధునికతను చాటిచెప్పిన ఆకర్షణీయ ప్రదర్శనలు, ప్రతి ప్రదర్శన శ్రమ, నైపుణ్యం, సంకల్పానికి అద్దం వేసింది. పాఠశాల ప్రిన్సిపాల్ రజితరావు మాట్లాడుతూ వైబ్రన్స్ 2కె25 మాదిరి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను, బహుళ అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి. విద్యతో పాటు వారు తమ సంస్కృతిని అర్థం చేసుకొని, ప్రపంచ స్థాయిలో తమ కీర్తిని చాటుకునేలా తయారవుతారు అన్నారు. మా టీచర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంజుల రామదేవి, ప్రిన్సిపాల్ రాజితారావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనికా రావు, సుమన్ రావు సీనియర్ పాత్రికేయుడు సిరిసిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు డ్రెస్సులు ఇవ్వని మున్సిపల్ అధికారులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల మున్సిపాలిటీలో గత ఏడాదిన్నర నుండి పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, ఇతర వస్తువులు ఇవ్వడం లేదని ఏఐటీయుసి జగిత్యాల మున్సిపల్ గౌరవ అధ్యక్షు లు వెన్న మహేష్ ఆరోపించారు.శుక్రవారం జగిత్యాలలో వెన్న మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు డ్రెస్సులు, సబ్బులు, నూనెలు, చెప్పులు 18 నెలలు గడిచిన అధికారులు ఇవ్వలేదని మండిపడ్డారు. గత ఆరు నెలల క్రితం దేవిశ్రీ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ అధికారులు కార్మి కులకు ఇవ్వాల్సిన వస్తువులను వెంటనే ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకపో వడం శోచనీయమన్నారు.అధికారులు ఇచ్చిన మాటకూ కూడా ఆచరణకు నోచుకోకపోవడంలో అంతర్యామేమిటో అర్థం కావడంలేదన్నారు. ఇప్పున్నట్టు 6 నెలల క్రితం అధికారులు ప్రగల్బాలు పలికి ఫొటోలకు పోజులిచ్చి పేపర్లలో రాయించుకున్నారని మహేష్ మున్సిపల్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కార్మికులకు ఇవ్వాల్సిన డ్రెస్సులు, ఇతర వస్తువులు వెంటనే అందించాలని లేకుంటే జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేయాల్సి వస్తుందని వెన్న మహేష్ హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం

**సూర్యరాయికల్**



ఫిబ్రవరి 5న ఢిల్లీ వారిచే నిర్వహించిన ఎక్స్ ప్లోరా ఒలంపియాడ్ పరీక్షల్లో రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాలరావు తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు.ఈ పరీక్షల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎన్.ప్రాచి(1వ తరగతి),జి.హిందూ(3వ తరగతి) రాష్ట్ర ప్రథమ స్థాయి, జి.శ్రీమన్య (4వ తరగతి),కార్తికేయ(6వ తరగతి) రాష్ట్ర ద్వితీయ స్థాయి ర్యాంక్‌లు సాధించారని, ఇట్టి విద్యార్థులను సిబిఐ మాజీ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ, మాజీ ఆర్మీ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసరావు, గీతం స్కూల్ ప్రొఫెసర్ టి విశ్వం, అసిస్టెంట్ ప్రొఫెసర్ జోసెఫ్ రత్న జయకర్, మాస్టర్ మైండ్స్, కృష్ణవేణి, ఒక్లీ స్కూల్స్ చైర్మన్ రాజు సింగని చేతుల మీదుగా మెమెంటోలను అందుకోవడం జరిగినదని ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు తెలిపారు.ఈ విజయం సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,పాఠశాల యజమాన్యానికి, సహకరించిన తల్లి దండ్రులకు అతిథులు శుభాకాంక్షలు తెలిపినట్లు వేణుగోపాలరావు పేర్కొన్నారు.రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ మండలం లోని అంబారిపేట గ్రామంలో శుక్రవారం ఆయిల్ పామ్ సాగుపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వినీల రైతులకు ఆయిల్ పామ్ సాగు పైన మెళకువలు, రైతుల సందేహాలు నివృత్తి చేశారు. ఆయిల్ పామ్ సాగు ఎంతో లాభదాయకంగా ఉంటుంది అని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని అందువలన ప్రస్తుతం టన్ను ధర 21,000 రూపాయలకు చేరిందని ముందు ముందు ఈ ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వివరించారు, ఈ కార్యక్రమంలో ఏ ఈ వో నాగరాజు, జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ అన్వేష్, రైతులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

**సూర్య - కథలాపూర్**



ఎఐసిసి, పిసిసి పిలుపు మేరకు మండలంలోని ఊటుపల్లి, పెగ్గెర్ల గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించి రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, రాజ్యాంగ విలువలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, అజీమ్, తొట్ల అంజయ్య, కల్లెడ గంగాధర్, కాశవత్తుల వంశీ, వేద్నారపు శ్రీహరి, గోపిడి ధనుంజయ రెడ్డి, వర్ధి నేని లింగారావు, వెలిచాల సత్యనారాయణ, దొమ్మాటీ అర్జున్ గౌడ్, కారపు గంగాధర్, లవన్ కుమార్,లైసెట్టి గణేష్ ముదాం శేఖర్, పాల నవీన్ మార్గం శ్రీనివాస్,స్వామి రెడ్డి వాకిటి రాజ రెడ్డి,బైరా మల్లేశం, బజాజ్ మహేష్,పంజాల సత్యనారాయణ గౌడ్,తిరుపతి నాయక్, ముబిన్, తేజ, బాలు,తలారి మోహన్ తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని మిని గురుకుల పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఉన్నత శిఖరాలను అధిగమించాలని అన్నారు. ఉపాధ్యాయ సిబ్బందితో పాటు విద్యార్థులకు 25వ వార్షికోత్సవ మెమెంటోలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత, సునిత, అరుణ, శ్రీలత, సులోచన, నవిత,జ్యోతి,వనిత,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థినులను లైంగికంగా వేదిస్తున్నాడని హెచ్ఎంపై డిఈవోకు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం కల్లెడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం విద్యార్థినులను లైంగికంగా వేదిస్తున్నాడని గ్రామస్తులు శుక్రవారం డిఈవో రాముకు కలెక్టరేట్‌లో కలిసి ఫిర్యాదు చేశారు. హెచ్ ఎం విద్యార్థుల కులాల గురించి తప్పుగా మాట్లాడటమే కాకుండా విద్యార్థినులను లైంగికంగా వేదిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. హెచ్ఎంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు

## అంగన్వాడీలో గర్భిణీలకు శ్రీమంతం

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ షాకీర్ సిద్దికి పాల్గొని గర్భిణీలకు ఫలహారాలు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, టీచర్ గంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ మొగురం శంకరకు ప్రతిభా పురస్కారం

**- ప్రశంసా పత్రాన్ని అందజేసిన ఎస్పీ**

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో గత మార్చి నెలలో 12 రోజుల పాటు జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించిన హెడ్ కానిస్టేబుల్ మొగురం శంకర్‌కు జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.

## పేదలకు వరం సన్నబియ్యం

**- నెరవేరిన కల జువ్వాడి నర్సింగ్ రావు**

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీని మండ లంలోని దర్మారం గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, ప్రారంభించారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ముఖ్యమంత్రి లక్ష్యంతో పేదలకు అందజేసే మాట నిలుపుకున్నారని, ప్రతి ఒక్కరు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సి కమిషన్ సభ్యులకు అంబేద్కర్ చిత్రపటం అందించిన డిక్కీ కో ఆర్డినేటర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులను శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ కలిశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటం అందించి అనంతరం జగిత్యాల జిల్లాలో షెడ్యూల్ కులాల వారి సమస్యలను, విన్నాపాలను వినతిపత్రం ద్వారా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిత్తారి ప్రభాకర్, నర్ర రాజేందర్, నకుమల్ల నరేందర్, దేవయ్య, శేర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ కడుపునిండా పౌష్టిక ఆహారం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పేదలందరికీ కడుపునిండా పౌష్టిక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్, పాలితం, కాసులపల్లి, అప్పన్నపేట, అందుగులపల్లి, రంగాపూర్, గౌరెడ్డి పేట, గురాంపల్లిలో రేషన్ దుకాణంలో శుక్రవారం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ దేశంలోనే మొట





టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోంద న్నారు. పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప వైస్ చర్మన్ కూర మల్ల రెడ్డి, నూగిళ్ల మల్లయ్య, సింగల్ విండో చెర్మన్ చింతపండు సంపత్,సందవేణి రాజేందర్, అరె సంతూష్, ఏడల్లి శెంకర్, వెల్చాలా రాజయ్య, మండల సత్యనారాయణ రెడ్డి,ఆడెపు వెంకటేష్, తోట శ్రీనివాస్, గంట రమేశ్, కొమ్ము శ్రీనివాస్, సునీల్ గౌడ్, ముత్యాల నరేష్, అనిల్ యాదవ్, జెడల రాజు, బొక్కల సంతోష్,గౌస్,కొమ్ము కర్నాకర్, అభిలాష్, సుధాకర్ రెడ్డి,రాకేష్, లక్ష్మణ్, మహేందర్, అశోక్ నరేందర్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందమైన చేతిరాతతోనే ప్రత్యేక గుర్తింపు

**- అంతర్జాతీయ చేతిరాతనిపుణుడు దిడ్డి సతీష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అందమైన చేతిరాతతోనే పాఠశాల పిల్లలకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని, అందువల్ల పిల్లలు చక్కని చేతిరాతను నేర్చుకోవాలని అంతర్జాతీయ చేతిరాత నిపుణుడు (ఇంటర్నేషనల్ కాలిగ్రాఫర్) దిడ్డి సతీష్ అన్నారు. శుక్రవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన "వారానికో వక్త" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ "మంచి చేతిరాతను రాయడం ఎలా"? అనే అంశంపై మాట్లాడుతూ బాల్యం నుంచి పిల్లలు చక్కటి దస్తూరిని నేర్చుకోవడం వల్ల వివిధ పరీక్షల్లో అధిక మార్కులు పొందే అవకాశముందని, ఇది ఏకాగ్రతతో అభ్యాసం



చేయడం ద్వారా వస్తుందన్నారు. పాఠశాల పిల్లలు పరిశీలన, పట్టుదల, ఏకాగ్రతతో పాటు సృజనాత్మకతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా సతీష్ పాఠశాల పిల్లలకు చేతరాతలో మెలకువలను నేర్పించారు. ఆంగ్ల భాషాక్షరాలు, పదాలను ఎలా రాయాలో తాను రాసి చూపించారు. తర్వాత పిల్లల చేత రాయించారు. ఉత్తమంగా రాసిన ఐదుగురు విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు, గుణాత్మక విద్యతోపాటు పిల్లల మానసిక, శారీరక వికాసానికి తోడ్పడే వివిధ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, కాలిగ్రాఫర్ దిడ్డి సతీష్, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, పిల్లలు, తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

**- జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి**

**సూర్య-సుల్తానాబాద్**



పెద్దపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి అన్నారు. ఇటీవల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గ్రంథాలయ కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాది గుడ్ల వెంకటేష్‌ను సంజీవరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా, అసెంబ్లీ ఎన్నికల్లో లీగల్ సెల్ కన్వీనర్‌గా, ఎమ్మెల్సీ ఉపాధ్యాయుల ఎన్నికల్లో పట్టణ కన్వీనర్‌గా, సుల్తానాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వహించిన వెంకటేష్ న్యాయవాద పరిషత్‌లో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ సుల్తానాబాద్ బార్ అసోసియేషన్‌లో గ్రంథాలయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమని, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, బీజేపీ జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, సుల్తానాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, నాయకులు నాగుల మల్యాల తిరుపతి, కోట నాగేశ్వర్, కామని రాజేంద్ర ప్రసాద్, ఏళ్లంకీ రాజు, ఎనగందుల సతీష్, కందునూరి కుమార్, పల్లె తిరుపతి, బుసరపు సంపత్, బుర్ర సతీష్ గౌడ్, వల్స సాయి కిరణ్, ఉషణ అన్వేష్, దాసరి వెంకటేష్, కొల్లూరి సంతోష్, మేంద శంకరయ్య, శేఖర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల సరఫరాపై ప్రత్యేక నిఘా

**- సి ఐ ప్రవీణ్ కుమార్**

**సూర్య -పెద్దపల్లి రూరల్**



గ్రామాల్లో మాదక ద్రవ్యాల సరఫరాపై పోలీసుల ప్రత్యేక నిఘా వుంటుందని పెద్దపల్లి సి ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని రాఘవాపూర్ ఎస్సీ కాలనీలో సి ఐ ఆధ్వర్యంలో ప్రజలకు డయల్ 100, సైబర్ నేరాలు, గంజాయి వినియోగంతో జరిగే నష్టాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. సి ఐ మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యస నాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అసంఘటిత కార్యకలాపాలు జరిగిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వామి, ఏ ఎస్సైలు సత్యనారాయణ, మునిర్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య మంథని**



ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 173లో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏప్రిల్ 3న ఆవునూరు భాను చందర్ ప్రభుత్వ భూమిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో 4 ఎకరాల స్థలంలో చెట్లను కొట్టివేసి చదును చేసి పొలం గట్లు వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మంథని మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు పై పోలీసులు సంబంధిత భాను చందర్ పై బిఎన్ఎస్ సెక్షన్ 324(4), 329(3) & సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేయాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వేగవంతంగా ఏటిసి నిర్మాణ పనులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ భవన నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం ఏటిసి భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 ట్రేడ్‌లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణం, పరికరాల అమరిక పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఐటీఐ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఐటిఐ వైస్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా న్యాయసేవాదికార సంస్థ సెక్రటరీ స్వప్న రాణి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రతి ఒక్కరూ పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా న్యాయ సేవాదికార సంస్థ సెక్రటరీ స్వప్న రాణి అన్నారు. మండలంలోని పెద్దకల్వల గ్రామంలో జిల్లా న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంకు జిల్లా న్యాయసేవాదికార సంస్థ సెక్రటరీ స్వప్న రాణి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మద్యంకు బానిస కాకుండా యువత దుర అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిశాంత్ రావు,డా.రాజేష్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీడివో భాస్కర్ రావు శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ల వివరాలు, ఇంటి పన్నులు 2025-26 డిమాండ్‌ను సిద్ధం చేసుకోవడం, ఉపాధి హామీ పనులను,నర్సరీల నిర్వహణ, వేసవి కాలంలో మంచి నీటి సమస్యలు ఉండకుండా చూసుకోవడం,వడ దెబ్బలు తగులకుండా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తగు సూచనలు,చలి వేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై ఎంపీడివో సమీక్ష చేసి సలహాలు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివోతో పాటు,ఎంపీవో కిరణ్,పిఆర్ఏఈ,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో 7,8 వార్డుల్లో జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ప్రారంభమయినట్లు పేర్కొన్నారు. మన దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. దేశంలో ఉన్న ప్రజలను విడగొట్టాలని చూస్తున్న బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఎండ కడుతూ ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు సంబంధించిన కుల గణనను పూర్తిచేసి దేశంలో ఒక రోల్ మోడల్ గా నిలిచిందని, ఎస్సి వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి బిల్లు ఆమోదింప చేయడం జరిగిందని ఆన్నారు. ఈ ర్యాలీ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండు చారిత్రకమైన బిల్లులను అసెంబ్లీలో ఆమోదం తెలపడం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం లోక్సభలో రెండు చట్టాలను రాజ్యాంగ సవరణ జరిపి షెడ్యూల్ 9 లో చేర్చాలనారు. పిసిసి అధ్యక్షులు, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కేంద్ర సోషల్ జస్టిస్ మంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిన్నటి రోజున బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ గర్జన నిర్వహించడం జరిగిందని, ఇందులో పలు పార్టీలు పాల్గొని తమ మద్దతును కూడా తెలియజేయడం జరిగిందనారు. కేంద్ర ప్రభుత్వం తొందరగా రెండు చట్టాలను షెడ్యూల్ 9 లో చేర్చాలని, సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను కలసి ధన్యవాదాలు తెలపడం జరిగిందని అన్నారు. అనేకమంది ప్రధానిలు కాంగ్రెస్ పార్టీ పక్షాన అనేక సంక్షేమ పథకాలు మలుచేశాయని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ముందుకు పోతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## వైభవంగా రాములోరి కల్యాణం నిర్వహించాలి

**- రాజన్న ఆలయ ఈవో ఈఓ కె వినోద్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు సందర్భంగా ఏప్రిల్ 06న శ్రీ సీతారాముల దివ్య కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించుటకు శుక్రవారం ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ యందు ఆలయ ఈఓ కె వినోద్ ఆధ్వర్యంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ ఉద్యోగులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో కె వినోద్ మాట్లాడుతూ వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా మరియు క్యూ లైన్‌లో ఏర్పాటు, పారిశుద్ధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు పూర్తిచేయాలి అని తెలియజేశారు. సిబ్బందికి కేటాయించిన విధులను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఆదివారము రోజున ఉదయము గం.11.55 ని.లనుండి శ్రీసీతారామచంద్రస్వామి వారల దివ్య కళ్యాణోత్సవము (భక్తోత్సవము), తదుపరి పూర్ణాహుతి, సాయంత్రము రథోత్సవము జరుగునని పేర్కొన్నారు. రాత్రి డోలోత్సవము (వసంతోత్సవము)తో కార్యక్రమం ముగుస్తుందని తెలియజేసారు. ఈ సమావేశంలో ఆలయ ఈఈ, డిఈలు, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఎస్పీఎఫ్ ఏ ఎస్ ఐ, సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రైతులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**- రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

**సూర్య, వీణవంక**



దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఓ కార్యక్రమంలో వ్యక్తం చేసిన అభిప్రాయాల కనుగుణంగా జాతీయ స్థాయిలో త్వరలో హైదరాబాద్‌లో రైతు సంఘాల నేతలు, మేధావులతో సదస్సు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తా మని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు శుక్రవారం సమాఖ్య కార్యాలయంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామీకరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం, రైతులకు చిన్న చూపు చూడడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు, రైతు కూలీలకు న్యాయం జర గాలంటే వారికి అన్ని శాఖల్లో రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే సంప న్నుల ఆధిపత్యంలోనే వ్యవస్థలు ఉండిపోయి కర్షకులకు న్యాయం జరగదని జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలతో దేశ వ్యాప్తంగా హర్షాతి రేకాలు వ్యక్తం అవుతూ చర్చలు జరుగుతున్నాయని, ఇది శుభ పరిణామ మని పోలాడి రామారావు పేర్కొన్నారు. జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు కోసం ప్రత్యేక రిజర్వేషన్ల అమలుకు రాజకీయాల కతీతంగా రైతు ప్రజాసం ఘాల ఆధ్వర్యంలో లక్ష్య సాధనకు దీర్ఘ కాలిక ఉద్యమాన్ని నిర్మిస్తామని పోలాడి రామారావు ప్రకటించారు. తాము చేపట్టబోయే ఉద్యమ పంథా దేశ వ్యాప్తంగా రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించబోతుందని, ఇది రైతన్నలు, రైతు కూలీలు అభ్యున్నతికి నవ శకానికి నాంది పలికుతుందని రామారావు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం రద్దు చేయాలి

**- ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు అక్తర్ జానీ**

**సూర్య, మెట్‌పల్లి**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని మెట్‌పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు అక్తర్ జానీ డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు అంతకుముందు బిల్లును వెనక్కి తీసుకునేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ చట్టం వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ముస్లిం సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ తమీజుద్దీన్, సెక్రెటరీ రైసుద్దిన్, మదర్సా ప్రెసిడెంట్ జవీద్, కలీం జానీ, అజీమ్, హకీమ్, షేక్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**- సిఐ వెంకటేశ్వర్లు**

**సూర్య చందుర్తి**



యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి సన్మార్గంలో మెదులుకోవాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితె ఆదేశానుసారం మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు. ఎస్సై అంజయ్య లు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసై ఆరోగ్యం పాడు చేసుకోవద్దని గంజాయిని సేవించిన విక్రయించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని. అపరిచితులను నమ్మి మోసపోవద్దని అన్నారు. వాహనదారులు మందు తాగి వాహనాలు నడపరాదని సరైన ధ్రువపత్రాలు కలిగి రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారుఈ. కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న విద్యా నృసింహ భారతి స్వామి

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం అనంతపురం శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీవిద్యా నృసింహ భారతి స్వామి దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతికి స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు పాదపూజ చేసి ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు ఇతర ఉద్యోగులు ఉన్నారు.

## చిగురుమామిడి నూతన ఎస్సైగా ఎస్. శ్రీనివాస్

**సూర్య చిగురుమామిడి**



కరీంనగర్ కమిషనరేట్ సి.ఎస్.బి. విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాస్‌ను చిగురుమామిడి నూతన ఎస్సైగా నియమిస్తూ గురువారంనాడు ఉత్తర్వులు వెలువడగా, ఆయన శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. భాధ్యతల అనంతరం చిగురుమామిడి నూతన ఎస్సై ఎస్. శ్రీనివాస్, కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఇంతకముందు చిగురుమామిడి ఎస్సైగా పనిచేసిన బి.రాజేష్ వి.ఆర్.కు బదిలీ అయ్యారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**



మంథని మండలం గుంజపడుగు గ్రామపంచాయతీ పరిధిలోని పద్మశాలి వాడకు చెందిన అరిసెనపల్లి శ్రీనివాస్(42) ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెల్సిన తన చిన్ననాటి మిత్రుడు సుంకు రామ్ చందర్ శుక్రవారం గుంజెపడుగులోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి రూ.50000/- (యాభై వేల రూపాయల) ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, సుంకు వెంకటేశ్వర్లు, రమేష్, సదాశివ్, రాజశేఖర్, జగన్, శ్రీనివాస్, ప్రసాద్, కిరణ్, సురేష్, రబ్బానీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది యువకుని ఆత్మహత్య

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఎంత ప్రయత్నించినా ఉద్యోగం రాలేదని ఆవేదనతో జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిరిసిల్లలో చోటుచేసుకుంది. సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం అంబికా నగర్‌కు చెందిన చింతకుంట దుర్గాప్రసాద్(22) అనే యువకుడు డిగ్రీ చదువుకుంటూ వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. గత కొంత కాలంగా అనేక పోటీ పరీక్షలు రాసినప్పటికీ ఉద్యోగం రాలేదని తీవ్ర మనస్థాపానికి గురయ్యాడని సిఐ తెలిపారు. ఈ కోవలోనే గురువారం రాత్రి 11 గంటల తర్వాత ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన వివరించారు. మృతుడి తండ్రి శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలలో భాగంగా ఈ కిడ్స్ విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఈ చామ్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి విద్యార్థికి కాన్వకేషన్ సర్టిఫికెట్స్‌ను ముఖ్య అతిథిలా చేతుల మీదుగా అందించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో పాటు నృత్యాలు చేసి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో జి ఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణారెడ్డి, ఏజిఎం చైతన్య రావు, ఆర్ఐ సత్యం రావు, ప్రిన్సిపాల్ జిమోల్, కోఆర్డినేటర్స్ శ్రావణి, రవళి, ప్రియ, అకాడమిక్ డీన్ మహేష్, ఏవో రాజేశం, వైస్ ప్రిన్సిపల్ రజిత, చైతన్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో

# తల్లిదండ్రులకు “స్వవికాస్”

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఆ పాఠశాల విభిన్న ఆలోచన, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు జిల్లాలోనే పెట్టింది పేరు. విద్యార్థుల విద్యాభివృద్ధికి పాఠశాల, విద్యార్థులు మాత్రమే కాదని సమాజం తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని భావించి “స్వవికాస్” అనే మేధో వికాస కార్యక్రమం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యా సంస్థలలో పిల్లల్లో ప్రవర్తన, విద్యా వికాసం ఎలా జరగాలి అనే విషయాల కొరకు తల్లిదండ్రుల కోసం “స్వవికాస్” పేరిట కార్యక్రమం నిర్వహించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యానికేతన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన విధానంపై కౌన్సిలింగ్, ప్రీ ప్రైమరీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ మోటివేషనల్ ఉపన్యాసకులు జగన్ గురూజీ తల్లిదండ్రులనుద్దేశించి ప్రసంగిస్తూ తల్లిదండ్రులు, పిల్లల మధ్య సంబంధాలు, పిల్లల్లో పెరుగుతున్న కొద్దీ పరిణామాత్మక, గుణాత్మక మార్పులను తల్లిదండ్రులు వారి పిల్లల మధ్య ప్రవర్తనా సంబంధాలను, స్నేహితులతో ప్రవర్తించే విధానాలను, ప్రస్తుతం మారుతున్న సాంకేతికత వలన విద్యార్థులలో వస్తున్న మంచి, చెడులను గురించి, భవిష్యత్తులో విద్యార్థులను విద్యాభివృద్ధి ఎలా



ముందుకు తీసుకెళ్లాలో తల్లిదండ్రులకు ప్రభావాత్మక, ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. అలాగే ముఖ్య అతిథులుగా విచ్చేసిన వేదం పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, స్లేట్ స్కూల్స్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో వేగంగా దూసుకొస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను జిల్లాలోనే ప్రథమంగా విద్యానికేతన్ ప్రతిష్టాత్మకంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయడం హర్షణీయమని ఏ ఐ ద్వారా సమర్థవంతమైన బోధన విద్యార్థుల ఆలోచనలలో, విద్యాభివృద్ధిలో వివేచనాత్మక, సృజనాత్మకత మార్పులు ఎలా జరుగుతాయో స్పష్టంగా తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు ఎవరైనా తమ పిల్లలను ఉన్నత స్థితిలో చూడాలనే ఆకాంక్ష ఉంటుందని, పాఠశాల పిల్లల విద్యాభివృద్ధిలో నేటి కాలంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని గుర్తించి, పాఠశాల విద్యా ప్రణాళిక, ఎదుగుతున్న కొద్ది పిల్లల్లో వచ్చే మార్పులు, వారిని సరైన విధానంలో ముందుకు తీసుకెళ్లడం, తల్లిదండ్రులు వారికి మార్గదర్శనం చేయాలనే ఉద్దేశంతో స్వవికాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మా విద్యార్థుల ప్రగతి ధ్యేయంగా, వారిని భవిష్యత్తు సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దడం కోసం, విలువలతో కూడిన విద్య కోసం నిరంతరం కృషి కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సందేశాత్మక నృత్యాలు, ప్రి ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే, చిన్నారుల పేరెంట్స్ ప్రదర్శించిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాలలో అకాడమిక్ ఎక్సలెన్స్ గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు సుందర్ (శ్రీ భాషిత ), జనార్దన్ రెడ్డి(మల్లారెడ్డి మెమోరియల్ స్కూల్స్ ), శ్రీకాంత్ రెడ్డి (స్లేట్ స్కూల్స్), శ్రీనివాస్ రెడ్డి (వేదం స్కూల్స్), వివేకానంద విద్యానికేతన్ ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏ వో తుంగాని సంపత్, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కవితా వేడుక సాహిత్య మాధుర్యంతో జరుపుకున్న అద్విత ఇంటర్నేషనల్ స్కూల్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ అంతటా సాహిత్యపు గంభీరత నిండిన కవితా గానం ప్రతిధ్వనించింది. కవితా వేడుక సాహిత్య మాధుర్యంతో, కవితల సాయంత్రంగా జరగడం విశేషం. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ అనుదీప్ సౌగాని, ప్రిన్సిపాల్ మాధురి శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ మిస్ దివ్య గౌరవ అధ్యక్షులుగా హాజరయ్యారు. విద్యార్థులు తమ సాహిత్య ప్రతిభను చాటుతూ, ప్రఖ్యాత కవుల కవితలను పఠించారు. జాన్ కీట్స్ రచించిన ‘ఓడ్ టు ఎ నైటింగేల్’ యొక్క మాధుర్యంతో ప్రారంభమై, రుడ్యార్డ్ కిప్లింగ్ యొక్క ‘ఇఫ్’ లోని లయబద్ధమైన జ్ఞానం, రాబర్ట్ ఫ్రాస్ట్ యొక్క ‘ది రోడ్ నాట్ టేకెన్’ లోని కవితా ప్రతిఫలనలు, వేరువేరు కాలాల కవిత్వాన్ని అందించాయి. సాహిత్య వికాసాన్ని ప్రతిబింబించే ఈ ఎంపికలు ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా చేశాయి. కళా విభాగం అందించిన అందమైన థీమ్ డెకర్, కవిత్వ భావాన్ని మరింత మధురంగా మార్చింది. భాషా విభాగం, హైస్కూల్ టీచర్ల సమగ్ర ప్రణాళిక, అమలు ఈ కార్యక్రమాన్ని అనుకూలంగా తీర్చిదిద్దాయి. అలాగే PET, అడ్మిన్ బృందం విస్తృతంగా చేసిన ఏర్పాట్లు కార్యక్రమాన్ని మరింత సజావుగా కొనసాగించాయి. ఈ సాయంత్రం విద్యార్థులను పదాలకు, భావోద్వేగాలకు సమీపించేలా ప్రేరేపించింది. ఈ వేడుక కేవలం కవితా పఠనం మాత్రమే కాకుండా, అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క సాహిత్య పదవికి, కళాత్మక ప్రకటనకు అద్భుతమైన నిదర్శనం అని మరోసారి నిరూపించింది.

## గ్రూప్-1కు ఎంపికైన గంగాధర ఎస్సై

సూర్య గంగాధర



గంగాధర మండల పోలీస్ స్టేషన్‌కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై వంశీకృష్ణ గ్రూప్ 1లో ఉత్తమ ర్యాంకు సాధించారు. ఇటీవల విడు దలయిన టిజీపిస్‌సి గ్రూప్ 1 ఫలితాలలో 390 ర్యాంకు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు. గ్రూప్ 1 ఉద్యోగం లక్ష్యంగా చదివానని ఉన్నతమైన ఉద్యోగం వస్తే కొనసాగడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ వంశీకృష్ణకు గ్రూప్ 1 లో ఉత్తమ ర్యాంకు రావడంతో మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన రేవెల్లి స్కూల్ విద్యార్థులు

సూర్య చొప్పదండి



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి బాధ్యతాయుత పౌరులుగా తయారు చేసి, సత్పరులుగా తీర్చిదిద్దాలనే సాంఘిక శాస్త్ర అధ్యయన లక్ష్యాలలో భాగంగా రెవెల్లి పాఠశాల విద్యార్థులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,హెచ్ఎం ఆనందం ఆధ్వర్యంలో గురువారం చొప్పదండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ని సందర్శించారు. ఎఫ్ఐఆర్ నమోదు, లాకప్,విచారణ, నిందితుల అరెస్ట్, బ్లూ కోర్ట్ సర్వీసెస్ వంటి పలు విషయాలపై పోలీస్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆకతాయిలు అమ్మాయిలను వేధించినా,గృహహింసకు గురైనా,చట్టేతర కార్యక్రమాలను నివేదించడానికి లేదా ఎలాంటి అత్యవసర పరిస్థితులలోనైనా పోలీసుల తక్షణ సహాయం కోరడానికి డయల్ 100కి కాల్ చేయాలన్నారు. సైబర్ మోసాలకు ఎక్కువగా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులే గురవుతున్నందున 1930కి 24 గంటల లోపు ఫోన్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

## శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు

సూర్య కరీంనగర్ టౌన్



స్థానిక లక్ష్మీపురం లోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఈరోజు కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కరాటే బ్లాక్ బెల్ట్, షాహిన్ శ్రీ కే వసంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు కరాటే లోని వివిధ రకాల స్పారింగ్, కటాస్ విభాగాలలో అత్యున్నత ప్రదర్శన కనబరిచారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్, కరటే మాస్టర్ పి.తిరుపతి, ఏ.ఓ ప్రతాపరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి, మానసికంగా శారీరకంగా దృఢంగా తయారు చేయడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వివిధ విభాగాలలో ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అత్యుత్తమ సర్టిఫికెట్, బెల్టును ప్రధానం చేయడం జరిగింది.

## రోగుల సేవలో నర్సుల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ఆస్పత్రుల్లో రోగులకు సేవ చేయడంలో నర్సుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో చదవబోతున్న మొదటి సంవత్సరం విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమం గణేష్ నగర్‌లోని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థుల ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రోగి కోలుకోవడంలో నర్సుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. మానవతా దృక్పథంతో వారు సేవలందించాలని సూచించారు. నర్సింగ్ విద్యను పట్టుదలతో అభ్యసించి భవిష్యత్తులో వివిధ హోదాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ నవీనా, నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మల, ప్రిన్సిపాల్ అనిత, వైస్ ప్రిన్సిపాల్ లీలావతి పాల్గొన్నారు.

## ఆర్మీ అగ్నివీర్ ఉద్యోగాల్లో సత్తాచాటిన తేజస్ విద్యార్థులు

సూర్య కొత్తపల్లి




ఆర్మీ అగ్నివీర్ ఉద్యోగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు అని తేజస్ విద్యాసంస్థల ఛైర్మన్ సి.హెచ్. సతీష్ రావు కొత్తపల్లి మండల కేంద్రంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తేజస్ విద్యాసంస్థల విద్యార్థులు మొత్తం 102 మంది ఉద్యోగాలు సాధించారు అని విద్యార్థులు అందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్ల పై ధాన్యం పోయకుండా రైతులు సహకరించాలి

- టౌన్ సిఐ తిరుమల్ గౌడ్


సూర్య హుజురాబాద్

హుజురాబాద్ మండలంలో వరి కోతలు మొదలయ్యాయని, రైతులెవ్వరు రోడ్లపై వరి ధాన్యాన్ని పోయకుండా సహకరించాలని హుజురాబాద్ టౌన్ సిఐ జి.తిరుమల్ గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతులు రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రాత్రిపూట వాహనాలు నడిపే వాహనదారులకు ధాన్యం కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. గతంలో రోడ్లపై ధాన్యం పోయడం వల్ల చాలా ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం కూడా జరిగిన సంఘటనలు మర్చిపోకూడదని అన్నారు. రైతులు ఎవరు రోడ్లపై ధాన్యాన్ని పోయావద్దని ఆయన సూచించారు.

## రేషన్ కార్డులే ఇయ్యలేదు, బియ్యం ఎట్లా ఇస్తారు?

- బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్

సూర్య వీణవంక



ఇంత వరకు కొత్త రేషన్ కార్డులు కూడా జారీ చేయలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ అన్నారు. వీణవంక మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ మాట్లాడుతూ మీరు రేషన్ కార్డులు ఇవ్వలేదు బియ్యం ఎట్లా ఇస్తారు? అని దుయ్యబట్టారు. ప్రజా పాలనని నాలుగు సార్లు చేసి ప్రజల్ని ముప్పు తిప్పలు పెట్టి కాగితాల మీద సంతకాలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం, పింఛన్ ఇస్తాం, రేషన్ కార్డు ఇస్తామని చెప్పి ఈరోజు ఒకటి కూడా నెరవేర్చని చేతగాని ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, విజయ్, అనిల్, అరవింద్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రిలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

## - ఈనెల 4 నుండి 16 వరకు కొనసాగనున్న ఉత్సవాలు - బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న భక్తజనం

## - 6న సీతారాముల కల్యాణ మహోత్సవం

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈ నెల 4 నుండి 16 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు సాయంత్రం 7 గంటలకు ఉత్సవమూర్తులను గ్రామ దేవాలయం నుండి ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రధాన దేవాలయంలో భాహ్య మందిర ప్రవేశం చేయించారు. దీనితో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.

**- మొదటి రోజు నుంచే మొదలైన భక్తుల సందడి**

బ్రహ్మోత్సవాలను చూడడానికి మొదటి రోజు నుంచే భక్తుల రాక మొదలైంది. చారిత్రక ఆనవాళ్లు కలిగిన స్వయంభూగా వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవాలను కనులారా తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు రావడం స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ.

**- అభివృద్ధికి నోచుకోని అపర భద్రాద్రి :**

భద్రాచలం తర్వాత రాష్ట్రంలో రెండవ అతిపెద్ద రాములోరి పుణ్యక్షేత్రంగా ఖ్యాతి గడించిన దేవాలయంగా గుర్తింపు పొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అరకొర సౌకర్యాలతో అభివృద్ధికి నోచుకోక బ్రహ్మోత్సవాల సమయంలోనే ప్రేమ వొలక˘బోస్తూ శాశ్వత ఈవో, శాశ్వత కమిటీ లేకుండా కేవలం ఇన్చార్జి ఈవో, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం బాధాకరమని, కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ ఆలయానికి శాశ్వత ఈవో, శాశ్వత కమిటీని ఏర్పాటుచేసి పురాతన ఆనవాళ్లు ఉన్న ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసి అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరిగేలా చేయాలని భక్తులు కోరుచున్నారు.



**బ్రహ్మోత్సవాల వివరాలు**

-ఈనెల 4 శుక్రవారం రాత్రి 7 గంటలకు స్వామివారి (ఉత్సవమూర్తుల) బాహ్య మందిర ప్రవేశం - ఈనెల 5 శనివారం రాత్రి 7 గంటలకు విశ్వక్సేనారాధన, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట - 6న ఆదివారం ఉదయం 10 గంటలకు - ధ్వజారోహణం, ఉదయం 11 గంటలకు ఎదురుకోళ్ళు, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం, రాత్రి 8 గంటలకు శేష వాహన సేవ - 7న ఉదయం 11 గంటలకు స్వామి వారి పట్టాభిషేకం, స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వత్సవం ప్రారంభం, రాత్రి 8 గంటలకు హంస వాహన సేవ - 8న సాయంత్రం 5 గంటలకు ప్రభుత్సోత్సవం, రాత్రి 8:30 కి గరుడ వాహన సేవ, - 9న సాయంత్రం 5 గంటలకు ప్రభుత్సోత్సవం, రాత్రి 8 గంటలకు హనుమత్ వాహన సేవ, - 10 న సాయంత్రం 5 గంటలకు ప్రభుత్సోత్సవం, రాత్రి 8 గంటలకు గజవాహన సేవ, - 11న సాయంత్రం 5 గంటలకు ప్రభుత్సోత్సవం ముగింపు, రాత్రి 9 గంటలకు అశ్వవాహన సేవ, దోపోత్సవం, - 12న సాయంత్రం 5 గంటలకు శకటోత్సవం(బండ్లు తిరుగుట), రాత్రి 9 గంటలకు సూర్య రథోత్సవం( చిన్న రథం), - 13న రాత్రి 9 గంటలకు స్వామివారి చంద్ర రథోత్సవం( పెద్ద రథం), - 14న మధ్యాహ్నం 3 గంటల వరకు చంద్ర రథం పైన స్వామి వార్ల దర్శనం, సేవల అనంతరం తిరుమాడ వీధుల్లో చంద్ర రథోత్సవం( పెద్దరతం ఊరేగింపు, రాత్రి 7 గంటలకు మహా పూర్ణాహుతి, - 15న ఉదయం 11 గంటలకు అష్టోత్తర శత (108) కళాశాభిషేకం, చక్ర స్నానం , రాత్రి 9 గంటలకు ద్వాదశరాధన , పుష్పయాగం( నాఖబలి), - 16న రాత్రి 9 గంటలకు సప్తవర్ణాలు, ఏకాంత సేవ

**బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం**

**- ఈవో కే.సుధాకర్**



బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆలయ ఈవో కే.సుధాకర్ తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సౌకర్యం, చలువ పందిళ్ళు, క్యూలైన్లు, పార్కింగ్, బందోబస్తు తదితర సౌకర్యాలను అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి చేశామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరుచున్నారు.



# ఇసుక పురాణం...రచ్చకెక్కిన ఇసుక వివాదం

## - ముందే హెచ్చరించిన సూర్య - "ఇసుక పురాణం" శీర్షిక తో కథనం

## - ఇసుక తరలించవద్దని ట్రాక్టర్ ముందు పడుకున్న వ్యక్తి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల మండలంలోని కల్లూర్ గ్రామంలో ఇసుక తరలింపు విషయంలో వివాదం చోటుచేసుకుంది,గత కొన్ని రోజులుగా కల్లూర్ గ్రామ శివారులో ఉన్న వాగు నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది, ఇదే విషయం పై రెవెన్యూ అధికారుల దృష్టి కి రావటంతో రెవెన్యూ అధికా రులు, వాగు వద్ద సుమారు పదిహేను ట్రిప్పుల ఇసుక వేలం వేశారు,వేలం దక్కించుకున్న వ్యక్తులు జేసీబీ,ట్రాక్టర్ల తో ఇసుకను తరలిస్తుండగా గ్రామా నికి చెందిన ఎల్లయ్య అనే వ్యక్తి అడ్డుకున్నాడు,ఇసుక నిల్వకోసం తాను కూడా కష్టపడ్డానని,తాను కూడా ఇసుక తీసుకువెళు తానని వారించాడు, ఇసుక వేలం వేసిన వ్యక్తులతో వాగ్వివాదానికి దిగాడు,ఇరువురిమద్య చిన్నపాటి గొడవ జరిగింది,జేసీబీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి, ,దీంతో గ్రామంలో కాస్తా ఉద్రుక్తత నెలకొంది, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలం చేరుకొని విచారణ చేపట్టారు. గ్రామంలో వేలంలో ఇసుక దక్కించుకున్న వ్యక్తులు గ్రామంలో కాకుండా ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారని ఎల్లయ్య పోలీసుల ముందు వాపోయాడు. పోలీసులు గ్రామస్తులు ఇరువురికి సద్దిచెప్పటంతో గొడవ సద్దుమనిగింది.గత నెల మార్చి 29 న ఇసుక పురాణం అనే శీర్షిక తో నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా గురించి వార్త ప్రచూరితం అయింది,కల్లూర్ లో కూడా జోరుగా ఇసుక దందా సాగుతుందని ప్రచూరితం అయింది...

# సీతారాముల కల్యాణానికి సిరిసిల్ల పట్టుచీర

## - బంగారు పోగులతో ప్రత్యేకంగా నేసిన చేనేత కళాకారులు వెల్ది హరిప్రసాద్

## - శ్రీరామనవమి సందర్భంగా భద్రాద్రి ఆలయానికి చీర అందించనున్న నేతన్న.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



శ్రీరామనవమి సందర్భంగా భద్రాద్రి ఆలయంలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవానికి సిరిసిల్ల నుండి బంగారు పట్టుచీర సిద్ధమైంది. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ పది రోజులపాటు రామనామ స్మరణతో దీక్ష చేపట్టి బంగారు జరిపోగులతో కూడిన అత్యంత అందమైన పట్టు చీరను మగ్గంపై తయారు చేశారు. శ్రీరామనవమి పర్వదినాన దివ్య తేజస్సుతో నిండి పోయే భద్రాచల క్షేత్రంలోని మిథిలా స్టేడియంలో సీతా సమేతుడైన శ్రీరామచంద్రుని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ శుభ తరుణంలో, లోక కళ్యాణకారులైన ఆ దివ్య దంపతులకు ప్రతి ఏటా పట్టుచీరను వెల్ది హరిప్రసాద్ రూపొందిస్తున్నారు. గత సంవత్సరం కూడా సీతారాముల కళ్యాణం సందర్భంగా సిరిసిల్ల నేత కళాకారుడు వెల్తి హరిప్రసాద్ అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేసిన పట్టు పీతాంబరాన్ని సమర్పించారు. ఈసారి సీతమ్మకు సమర్పించే బంగారు పట్టు చీరను ప్రత్యేకంగా చేనేత మగ్గం పై నేయడానికి సిరిసిల్ల నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ 10 రోజుల పాటు శ్రమించారు. చీర కొంగులో భద్రాద్రి ఆలయ మూలవిరాట్ దేవతామూర్తులను చిత్రాలు వచ్చే విధంగా నేశాడు. చీర కింది బార్డర్లో శంకు,చక్ర నామాలు, హనుమంతుడు,గరత్మంతుని చిత్రాలను పొందుపరిచారు. మరోవైపు చీర మొత్తం శ్రీరామ రామ రామేతి రమే రామ మనోరమే! సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే అనే శ్లోకం 51 సార్లు వచ్చే విధంగా చీరను నేయడం విశేషం. ప్రత్యేకంగా చేనేత మగ్గంపై నేసిన చీరకు వన్ గ్రామ్ గోల్డ్ జరి పట్టు దారం ఉపయోగించి,800 గ్రాముల బరువు ఉండే ఏడు గజాల చీర తయారు చేశారు. చేనేత,పవర్లూమ్ పరిశ్రమకు ఖ్యాతిగాంచిన సిరిసిల్ల పట్టణానికి చెందిన హరి ప్రసాద్ దేవతామూర్తులకు అరుదైన చీరలు నేస్తూ పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ అరుదైన చీరలను ప్రభుత్వము కొనుగోలు చేసి దేవాదాయ శాఖకు అందించాలని, చేనేత కలను ప్రోత్సహించి, నేత కళాకారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. ప్రతి సంవత్సరం సీతారాముల కల్యాణానికి సిరిసిల్ల నేతన్నకు పట్టు వస్త్రాలు నేసే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. గత మూడు సంవత్సరాలుగా సీతారాముల కల్యాణానికి ప్రత్యేకమైన చీరలు నేస్తున్న హరి ప్రసాద్ ను పలువురి అభినందనలు అందుకుంటున్నాడు.

# స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పెండింగ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## - కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పెండింగ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా శుక్రవారం రోజు నగరపాలక సంస్థ కార్యాలయం లో ఇంజనీరింగ్ అధికారులు, ఆర్వీ కన్సల్టెన్సీ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. స్మార్ట్ సిటీ లిమిటెడ్ లో అభివృద్ధి చేపట్టి ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు వారిగా పనులు జరుగుతున్న తీరు... పురోగతిని డీఈ, ఏఈ వారిగా అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ సిటీ లో చేపట్టిన కశ్మీర్ గడ్డ సమీకృత మార్కెట్, ఇంటి గ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ భవనం, డిజిటల్ లైబ్రరీ, 24/7 వాటర్ సప్లై, జీబ్రా క్రాసింగ్, డంపు యార్డు బయోమైనింగ్, టవర్ సర్కిల్ అధునీకరణ తో పాటు బొమ్మకల్, పద్మానగర్, వన్ టౌన్ జంక్షన్ హైలాండ్ అభివృద్ధి పనుల పై చర్చించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో పనులు చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలని వారు. బోర్డ్ అప్రూవల్ ప్రకారం అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఇచ్చిన ప్రాజెక్టుల పనులన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి గ్యాప్స్ ఉన్న పూర్తి చేసేలా చూడాలన్నారు. పలు ప్రాజెక్టులకు సంబంధించిన వర్క్ స్లిప్ సబ్ మిట్ చేయాలని కోరారు. డిజిటల్ లైబ్రరీ, కాశ్మీర్ గడ్డ సమీకృత మార్కెట్ తదితర పనులను పూర్తి చేసేలా చూడాలని ఆర్వీ కన్సల్టెన్సీ అధికారులను ఆదేశించారు. టవర్ సర్కిల్ అధునీకరణ పనుల పై దృష్టి పెట్టాలన్నారు. వన్ టౌన్ జంక్షన్ పనులను పది రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. అంతే కాకుండా పద్మనగర్ జంక్షన్, బొమ్మకల్ జంక్షన్ పనులను కూడ ప్రరంభం చేసి పూర్తి చేసేలా చూడాలని కోరారు. నగరంలోని రాజీవ్ పార్కులో స్థానిక ప్రజల సీటింగ్ కోసం కాంట్రాక్టర్ తో బేంచ్ లు ఏర్పాటు చేసేలా చాడాలని కోరారు. నగరంలోని డంపుయార్డ బయోమైనింగ్ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఏజెన్సి వారితో ప్రతి రోజు 12 గంటలు బయోమైనింగ్ యంత్రం నడిచేలా చర్యలు తీస్కోవడంతొ పాటు ప్రత్యేక రికార్డును పాటిస్తూ... పని చేసిన సమయం వివరాలను పొందు పరచాలన్నారు. వచ్చే వర్షకాలంలో బయోమైనింగ్ కు ఇబ్బంది ఉటుంది కాబట్టి వేసవి కాలంలో బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి స్థాయిలో కొనసాగేలా అధికారులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంజీవ్, డీఈ లచ్చిరెడ్డి, అయూభ్ ఖాన్, ఆర్వి టీం లీడర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి

**- ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవలని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని వారి చాంబర్లో ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ జేఏసీ నాయకులు వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మస్తే మా బ్రతుకులు బాగుపడతాయి అనుకున్నాం కానీ ఇలా బజారులో పడతాయని ఎన్నడూ కలలో కూడా ఊహించలేదు.. మాకు రావలసిన జీతభత్యాలు, పెన్షనర్ బెనిఫిట్స్, పెండింగ్ బిల్లులు, ఎంప్లాయిస్ హెల్త్ కార్డు గురించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితిలో వస్తాయని ఊహించలేదు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం గురించి ఆలోచించాలి మేము కూడా ప్రజల్లో భాగస్వాములు అని గుర్తించాలి ప్రజలను ప్రజా ప్రతినిధులను కడుపులో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునేది మా ప్రభుత్వ ఉద్యోగులే... తుపాకులకు భయపడే రోజులు పోయి తుమ్మితే భయపడే రోజులు వచ్చినప్పుడు.. తమ ప్రాణాలను పణంగా పెట్టి కరోనా కష్టకాలంలో ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడింది మా ప్రభుత్వ ఉద్యోగులే... విష జ్వరాలు ప్రబలిన పుడు ప్రజలను ప్రజాప్రతినిధులను కాపాడేది మా ఉద్యోగులే... ప్రజల మాన ప్రాణాలను ఆస్తులను కాపాడేది మా ఉద్యోగస్తులే. ప్రజలకు విద్యాబుద్ధులు చెప్పేది మా ఉద్యోగులే... రాత్రనకా పగలనకా ఎండనక వాననక మీటింగులు చేస్తూ బందోబస్తులు చేస్తూ ప్రజల ఆస్తులను మన ప్రాణాలను కాపాడేది మా పోలీసు ఉద్యోగస్తులే... మాకు న్యాయబద్ధంగా రావలసిన జీవిత బత్యాలు,పెండింగ్ బిల్లులు, ఐదు డిఏలు, పిఆర్సి, హెల్త్ కార్డు, మా జీతాలు ఈ కుబేర్ ద్వారా కాకుండా జిల్లా ట్రెజరీల ద్వారా ఇప్పించాలని కోరుకుంటున్నాం మేము దాచుకున్న డబ్బులు మాకు రాకపోయేసరికి ఉద్యో గులందరూ భయాందోళనలకు లోఐ మానసిక ఆందోళనలకు గురి అవుతున్నారు గుండె పోటులకు గురవుతున్నారు, ఉద్యోగులందరూ నిరాశ నిస్పృహలతో ఉన్నారు. మీ వంతు బాధ్యతగా మా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి మా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నామని అన్నారు. కర్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి జేఏసి కన్వీనర్ టీజీవల జిల్లా సంఘం అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మేందర్ సింగ్ కిరణ్ కుమార్ రామస్వామి రాజేష్ భరద్వాజ్ సుమంత్ రావు శంకర్ శారద సునీత తిరుపతి గంప చంద్రశేఖర్ కరుణాకర్ రెడ్డి మర్రి జయపాల్ రెడ్డి వెలిచాల వెంకటస్వామి ఎల్ కనకయ్య జి శ్రీనివాస్ కుమార్ ప్రేమ్ సాగర్ హర్ ప్రీత్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీరాముడు ధర్మానికి ప్రతీకని, చక్కటి పరిపాలనకు నాంది అని స్వామి మరియు స్వామి వారి పూజా కార్యక్రమాలు చేసిన గాని, చూసినా గాని, విన్నా గానీ, ప్రచారం చేసినా గాని అన్ని రంగాలలో విజయం సాధ్యమవుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక క్రిస్టియన్ కాలనీలోని వారి స్వగృహంలో సప్తగిరి కాలనీలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల పురస్కరించుకొని నిర్వహింపబడుతున్న వసంతోత్సవాలలో భాగంగా నేడు వారి ఆధ్వర్యంలో వారి స్వగృహన వారి పరివారంతో కలిసి ఏర్పాటు చేసినటువంటి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ లోక కళ్యాణార్థమై శ్రీరాముడు ఉద్భవించాడని, ప్రజల రక్షణకై ఎల్లప్పుడూ ఉంటాడని మరియు స్వామివారి పూజా కార్యక్రమాలు చేసిన వారికి సకల శుభాలతో పాటు అష్టైశ్వర్యాలు కూడా సిద్ధిస్తాయని వారు చెప్పారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి ఎదుర్కోలు మహోత్సవాన్ని చాలా చక్కగా, ఘనంగా, శోభయమానంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రుతంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు.శ్రీరామనవమి సందర్భంగా ప్రతి ఒక్కరూ రామ నామాన్ని జపించాలని మరియు ధర్మాన్ని పాటించి అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఫీజు చెల్లించని ప్రకటన బోర్డులను తొలగింపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఫీజు చెల్లించని ప్రకటన బోర్డులను తొలగించాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో శుక్రవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సిబ్బంది రంగంలోకి దిగారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆడ్స్ ఏజెన్సి సంస్థలు నగరపాలక సంస్థ కు పెద్ద మొత్తంలో బకాయి ఉండి... ప్రకటనల బోర్డుల ఫీజు చెల్లించక పోవడంతో నగరంలోని పలు ప్రకటన బోర్డులను ఏసీపీ వేణు ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పలు ప్రదేశాల్లోని ప్రకటన బోర్డులను తొలగింపు చర్యలు చేపట్టారు. నగర వ్యాప్తంగా పసు ప్రదేశాల్లో ఉన్నా ఆడ్స్ ఏజెన్సీ సంస్థల హోర్డింగ్ ప్రేమ్ లను టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించి వేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రకటన బోర్డులు, హోర్డింగ్ లకు సంబంధించిన ఆడ్ ఏజెన్సీ సంస్థలు నగరపాలక సంస్థ కు ఫీజు చెల్లించకుండా పెద్ద మొత్తంలో బకాయి ఉన్నట్లు తెలిపారు. ప్రకటన బోర్డులకు సంబంధించి చెల్లించాల్సిన ఫీజులు చెల్లించక పోవడంతో ఆడ్స్ సంస్థలకు నోటీసులు కూడ జారీ చేయడం జరిగిందన్నారు. గడువు ముగియడంతో బకాయి ఉన్న ఆడ్స్ హోర్డింగ్ ప్రేమలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ విభాగం ను ఆదేశించినట్లు తెలిపారు. నగరంలో ఫీజులు పలు హోర్డింగ్లను తొలగించి వేసినట్లు తెలిపారు. నగరపాలక సంస్థకు అర్బన్ ఆడ్స్, కనిష్క్ ఆడ్స్, ప్రకాష్ ఆడ్స్, రమేష్ ఆర్ట్స్, శ్రీ ఆర్ట్స్, శ్రీకరణీ ఆడ్స్, వైష్ణవి ఆడ్స్, రోషన్ ఆడ్స్, అక్షిమా ఆడ్స్, యూనిఐ ఆడ్స్, కామక్షి అసోసియేట్స్, లక్ష్మీ ఆడ్స్ తదితర ఏజెన్సీ సంస్థలు పెద్ద మొత్తంలో ఫీజు బకాయి ఉన్నందున వాటికి సంబంధించిన హోర్డింగ్ ప్రేములను తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది కి తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి వేణు, టీపిఎస్ తేజస్విని, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

**సూర్య కొత్తపల్లి**

బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్,సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమమే లక్ష్యంగా బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టడం జరిగిందని దీనిని కేంద్రం తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి పోరునంది జలపతి**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



భారత దేశంలో వలసవాదం,సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్యోద్యమం,కుల నిర్మూలనకోసం జరిగిన సామాజిక సంస్కరణోద్య మాలు కన్న ముద్దుబిడ్డ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని అలాంటి గొప్ప మహనీయుని జయంతి ని పురస్కరించుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని AIAYS జిల్లా ప్రధాన కార్యదర్శి పోరునంది జలపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వరాజ్య ఉద్యమంతో, తదనంతరం జరిగిన దేశ పునర్నిర్మాణం తో ఆ మహనీయుని కృషి ఎంతో ఉన్నదని, ఆయన ను స్మరించుకోవడం అంటే భారతదేశ స్వాతంత్ర్యం,సామాజికోద్యమాల సమున్నత ఘట్టాలను గుర్తు చేసుకోవడమే అవుతుంది.అందుచేత ఆ మహనీయుని జన్మ దినం సందర్భంగా ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు తిమ్మా పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జయంతోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కావున తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల అంబేద్కర్ వారసులు,మేధావులు, ప్రజా సంఘాల నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు విశేష ఆదరణ లభిస్తున్నది

**- మూడు రోజులలో 14 డివిజన్లలో పాదయాత్ర**

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం గ్రామాలలో సాయంత్రం డివిజన్లలో పాదయాత్ర కొనసాగుతుందని 3,22,24,25 డివిజన్లలో కొనసాగి సుభాష్ నగర్ బుద్ధ విగ్రహం వద్ద ముగుస్తుందని తెలిపారు.గాంధీ మహత్ముడు వంద సంవత్సరాల క్రితం జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసిన విషయం ఈ తరానికి తెలుపుతూ అదే విధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించుకుంటూ బిజెపి నాయకులు అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజలలోకి వెళుతున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో నియోజక వర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,స్థానిక డివిజన్ల బాధ్యులు గంట కళ్యాణి శ్రీనివాస్,దండి రవీందర్,జిడి రమేష్,కల్వల రామచంద్రం,కుర్రపోచయ్య,కీర్తి కుమార్,ముల్కల కవిత,యనమల మంజుల, మెండి చంద్రశేఖర్, కర్ర రాజాశకర్,ముక్క భాస్కర్,రాజకుమార్,రోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

**సూర్య జమ్మికుంట**



జిల్లా క్షయ నియంత్రణ సంస్థ, జమ్మికుంట టిబి యూనిట్ ఆధ్వర్యంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో టిబి మందులు వాడుతున్న వారికి న్యూట్రిషన్ కిట్లు అందించారు.జమ్మికుంట పట్టణంలోని ఆరోగ్య ఉపకేంద్రం 1లో నిక్షయ్ పోషణ యోజన పథకంలో భాగంగా వారికి డాక్టర్ మొలుగురి చందన ఈనెల న్యూట్రిషన్ కిట్ నిత్యవసర సరుకులు అందించారు ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ వారికి పోషకాహారం నిమిత్తం నెలకు రూ 1000 అందించడం జరుగుతుందని తెలిపారు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి టిబి మందులు పూర్తిగా 6 నెలల కోర్సు వాడితే టిబి వ్యాధి పూర్తిగా నయం అవుతుందని టిబి వ్యాధి పట్ల ఎవరు అజాగ్రత్తగా ఉండరాదని అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రభుత్వం అందించే ఉచిత మందులతో పాటు నెలకు రూ 1000, న్యూట్రిషన్ కిట్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ రత్న కుమారి, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, ఆరోగ్యశాఖ సిబ్బంది సరళ, మంజుల, సాజిదా,రజిత, రాదా, నరేందర్ ఎన్జీవో తిరుపతి ఆశాలు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ అధికారి కిరణ్

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల నూతన పంచాయతీ అధికారిగా బేరి కిరణ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.మండల అధికారులు కిరణ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఎలిగేడు మండలంలో పనిచేసిన పంచాయతీ అధికారి ఆరీఫ్ హుస్సేన్ శ్రీరాంపూర్ మండలానికి బదిలీపై వెళ్లారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ - సన్న బియ్యం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన విప్

**సూర్య, ధర్మారం**

పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలంలోని కటికెనపల్లి, మేడారం గ్రామాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పర్యటించి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ప్రజలంతా మంచి భోజనం చేయాలనే సంకల్పంతో సన్న బియ్యం సరఫరా ప్రారంభించడం జరిగిందని, ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని



అన్నారు. మేడారం గ్రామంలో అవసరమైన రోడ్డు, డ్రైయిన్ వంటి మౌలిక వస్తువులు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా తాను స్వయంగా బాధ్యత తీసుకుంటున్నానని ప్రభుత్వ విప్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ధర్మారం మండలంలో 2 వేల 300 మంది రైతులకు వానాకాలంలో 7 కోట్ల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, ప్రస్తుత యాసంగి సీజన్ లోను అదే విధంగా ఎటువంటి కోతలు లేకుండా బోనస్ చెల్లించి సన్న వడ్లు కొనుగోలు చేస్తామని అన్నారు. ధర్మారం మండలంలో 36 వేల సిలిండర్ లను 500 రూపాయలకే రూ.7 కోట్ల సబ్సిడీ భరించి సరఫరా చేసామని అన్నారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ కాడే సూర్యనారాయణ దేవి జనార్ధన్ కొత్త నర్సింహం ఎడుఘ్ల అంజయ్య జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ వకీల్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై అవగాహనకు సహకరించాలి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య అవగాహన కార్యక్రమానికి ప్రైవేట్ పాఠశాలలు తమ వంతు సహకారాన్ని అందించాలని హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మార్సీలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ప్రిన్సిపాల్ తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమం కోసం ఈ నెల 19న హుజురాబాద్ లో నిర్వహించే చెత్త సేకరణ పారిశుద్ధ్యం పై అవగాహన కోసం ప్రైవేట్ పాఠశాలలు తమ పిల్లలతో పారిశుద్ధ్యం పై ఎగ్జిబిట్లు తయారు చేయించి ప్రదర్శనకు ఉంచాలని పిల్లలకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, హుజురాబాద్ ట్రస్మా అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పొరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్ యాదవ్, సభ్యులు విన్సెంట్ జార్జ్, పరాంకుశం కిరణ్ కుమార్, సిఆర్పీ అమరేందర్ గౌడ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ లక్ష్యంగా పాదయాత్ర

**సూర్య, ఎండపల్లి**

అంబేద్కర్ మహాత్మా గాంధీ ఆశయాలను సిద్ధాంతాలను, రాజ్యాంగాన్ని కాపాడడం కోసం ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ రియాజ్ అన్నారు. ఏఐసిసి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్ర వారం ఎండపల్లి మండల కేంద్రం నుండి రాజారాం పల్లి కూడలి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ మహాత్మా గాంధీ చిత్రపటాలు, రాజ్యాంగ పుస్తకాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి అధికార ప్రతినిధి తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, మహ్మద్ అఖి, సంగ రమేష్, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోకనపల్లి సతీష్, మాజీ ఎంపీటీసీ మంజుల, మాజీ ఉప సర్పంచ్ చెన్న కుమారస్వామి, గెల్లు శ్రీనివాస్, పుదరి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్నాపురం రవి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు ఎస్సి ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలి

### - రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



అధికారులు ఎస్సి, ఎస్టీ వర్గాల ప్రజలకు మానవీయ కోణంలో స్పందించి వారి అభ్యున్నతి కి కృషి చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్ సి, ఎస్ టి అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులకు ఐ.డి.ఓ.సి వద్ద అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, ఎస్పీ అశోక్ కుమార్ సాదరంగా స్వాగతించారు. పోలీసు వారి చే గౌరవ వందనం స్వీకరించారు. అనం తరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగం లో ఎస్సి, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అడిషనల్ కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తి గా వారికే కేటాయించాలని, నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పకుండ పాటిం చాలని అన్నారు. ఎస్ సి, ఎస్ టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్ సి, ఎస్ టి లకి సంబదించిన భూములపై కేస్ లు త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ చట్టం పై అధికారులు ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతినెల చివరి రోజున ఖచ్చితంగా పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని, హెడ్ కాని స్టేబుల్ ఆర్ ఐ ల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తహసీల్దార్, ఎస్ఐలు పౌరహక్కుల దినోత్సవం కి హాజరు అయి ప్రజలకి చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు. ధర్మపురి శాసన సభ్యులు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని అమలు కు కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. గడేపల్లి పరిధిలో ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించారాని, ఆ భూములను పరిరక్షించాలని కోరారు.

## వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



వయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు. మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య, ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామానికి చెందిన జిల్లెల మల్లమ్మ ,గొల్లపల్లి మండల కేంద్రానికి ఈడగోటి రాజయ్య , సారంగాపూర్ మండల కేంద్రానికి ఏలూరి మల్లవ్వల తదితర ,వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను,కోడళ్లను,అల్లుళ్ళను , మనుమలను, మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు, కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు. ఈ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ, చంపు తనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే జగిత్యాల డివిజన్ లో ఒక కుమారునికి 6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవో విధించిన విషయాన్ని వివరిస్తూ హరి అశోక్ కుమార్ ఆ కొడు కులకు, కోడళ్లకు, కూతుర్లకు,మనుమలకు కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ. తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు. ఈ విచారణలో తెలంగాణ ఆల్ సీని యర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కౌన్సెలింగ్ అసిస్టెంట్స్ వెల్ముల ప్రకాష్ రావు, గౌరిశెట్టి విశ్వనాథం, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య ,వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ ,తదితరులున్నారు.

## గ్రీన్ వుడ్ స్కూల్ లో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్ లో ముందస్తు శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ రామ పట్టాభిషేకం వేషధారణలతో,వివిధ రకాల భక్తి గేయాల పై విద్యార్థుల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠ శాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాముని జీవితం అందరికి ఆదర్శమని,రామాయణం అందరు విద్యార్థులు చదవదగ్గ గొప్ప మహా కావ్యమనీ,భారతదేశం లోని అన్ని భాషల యందు, అన్ని ప్రాంతా లనందు ఈ కావ్యం ఎంతో ఆదరణీయం, పూజనీయం అన్నారు. 24,000 శ్లోకాలతో కూడిన రామాయణం భారతదేశంలో హిందూ ధర్మం చరిత్ర, సంస్కృతి,నడవడిక,నమ్మకాలు,ఆచారాలపై అనితరమైన ప్రభావం కలిగి ఉందనీ,రామాయణంలో శ్రీ సీతారాముల పవిత్ర చరిత్ర వర్ణింపబడిందనీ, తండ్రీకొడుకులు,భార్యాభర్తలు,అన్నదమ్ములు, యజమాని-సేవకులు, మిత్రులు, రాజు-ప్రజలు, భగవంతుడు-భక్తుడు వీరందరి మధ్య గల సంబంధ బాంధవ్యములు,ప్రవర్తనా విధానములు రామాయణములో చెప్పబడిన వన్నారు. చాలా మంది అభిప్రాయములో రామాయణములోని పాత్రలు ఆదర్శ జీవనమునకు ప్రమాణముగా స్వీకరిస్తారు. అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యజ్ఞశ్రీ, అనిత, హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయునీలు విద్యార్థులు పాల్గొన్నారు..



## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**సూర్య, మెట్‌పల్లి**

ఇంటి పన్ను వసూళ్ల లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీ స్థాయిలో నిలవడంతో మెట్‌పల్లి మున్సిపాలిటీ తరుపున అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు ల ఆదేశాలతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ మోహన్ తో పాటు రెవెన్యూ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, సేవదల్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, సాయిరెడ్డి,రమేష్, మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లి గ్రామంలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఎంపీడీవో శంకర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలలను నిజం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ముజాఫరుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని కమలాపూర్ చౌరస్తాలోని రేషన్ డీలరు షాపు నం.1 వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లత, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి మండలంలో 39 రేషన్ షాపులకు గాను 18వేల 5వందల 35 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 52వేల 7వందల 96 మంది లబ్ధిదారులకు 3వేల 3వందల 25.57 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను త్వరలోనే



అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని గాని, దరఖాస్తు చేసుకున్న పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. సన్నబియ్యాన్ని తీసుకుంటున్న ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని అధికారులకు సూచించారు. అదే విధంగా రేషన్ డీలర్లు 5వేల రూపాయల గౌరవ వేతనం, బియ్యం సరఫరాలో తరుగు, హమాలీ ఖర్చులు వంటి కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని, వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య, డిప్యూటీ తహసిల్దార్ సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు కుంట సుధాకర్, రఫియుద్దీన్, సీపతి సత్యనారాయణ , రంగు అశోక్, కార్యకర్తలు, తెల్ల రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ - కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి కి వినతి

**సూర్య జగిత్యాల:**

జగిత్యాల జిల్లాగా ఏర్పాటు అనంతరం జిల్లా కేంద్రం విస్తరణ వేగవంతమైందని వివిధ ప్రాంతాల నుంచి ప్రజల వలసతో మౌలిక వసతుల ఏర్పాటుకు అవసరమైన నిధులను కేటాయించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శిని కోరారు. ఈ మేరకు నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ఆయనని ఢిల్లీలో కలిసిన ఎమ్మెల్యే వినతి పత్రాన్ని అందజేసి, జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై చర్చించారు. జగిత్యాల పట్టణం జిల్లాగా ఏర్పడ్డ తర్వాత జిల్లా కేంద్రం త్వరతగతిన నలువైపులా అభివృద్ధి చెందుతూ



విస్తరిస్తుందని అన్నారు. జగిత్యాల పట్టణానికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అత్యంత ఆవశ్యకం గా ఉందని, మురుగునీటి శుద్ధి ప్లాంటు అవసరం ఉందని, 400 కోట్ల అంచనా తో డిపిఆర్ తయారు చేయడం జరిగిందని వివరించారు. యు ఐ డి ఎఫ్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్టిపి సీవరేజ్ ప్లాంటు కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని నిధులు మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు మోరపల్లి సత్యనారాయణ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

## నైపుణ్య అభివృద్ధికై సమావేశం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని ఘన్ముకుల పిఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులలో నైపుణ్యాల అభివృద్ధి కొరకు నిర్వహించబడిన ఎక్స్‌పర్ట్ టాక్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కెల్విగ్రఫెర్ చేతివ్రాత నిపుణులు రాంపల్లి విజయ భాస్కర్ చే విద్యార్థులకు మెరుగైన చేతిరాత నైపుణ్యం కొరకు పాఠశాల విద్యార్థులందరికి శిక్షణ తరగతిని ఉదయం 9 గంటల 12 వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, అభ్యాసం చేసి మెరుగైన చేతివ్రాతను పొందాలని, మంచి చేతివ్రాత వల్ల పరీక్షల్లో మంచి మార్కులతో పాటు మంచి వైఖరులు, క్రమశిక్షణ, భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిద్దేశ్వరీ, స్వప్న , బాలయ్య, అరుణ కిరణ్, రవి, వెంకటేష్, సందీప్, సతీష్, రవిందర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## పోలీస్ స్టేషన్ సందర్శించిన రేవెల్లి స్కూల్ విద్యార్థులు

**సూర్య, చొప్పదండి**

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి బాధ్యతాయుత పౌరులు గా,సత్పరులుగా తీర్చిదిద్దాలనే సాంఘిక శాస్త్ర అధ్యయన లక్ష్యాలలో భాగంగా రేవెల్లి పాఠశాల విద్యార్థులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,హెచ్ఎం ఆనందం ఆధ్వర్యంలో గురువారం చొప్పదండి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఎఫ్ఐఆర్,నమోదు,లాకప్,విచారణ, నిందితుల అరెస్ట్, బ్లూ కోర్ట్ సర్వీసెస్ వంటి పలు విషయాలపై పోలీస్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆకతాయిలు అమ్మాయిలను వేధించినా, గృహహింసకు గురైనా, చట్టేతర కార్యక్రమాలను నివేదించడానికి లేదా ఏలాంటి అత్యవసర పరిస్థితులలోనైనా పోలీసుల తక్షణ సహాయం కోరడానికి డయల్ 100 కి కాల్ చేయాలని తెలిపారు.సైబర్ మోసాలకు ఎక్కువగా పాఠశాల,కళాశాల విద్యార్థులే గురవుతున్నందున 1930 కి 24 గంటల లోపు ఫోన్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే గర్భిణీలకు,పిల్లలకు ఆరోగ్యం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామం అంగన్వాడి కేంద్రం లో రాయికల్ సెక్టర్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసి, పిల్లలకు బరువులు,ఎత్తులు, కొలతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ,పోషకాహారం గురించి చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు,పండ్లు మిల్లెట్స్ గూర్చి వాటి యొక్క ప్రాముఖ్యత, పోషక విలువల గూర్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, ఆయా లక్ష్మి, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో అవార్డు..మున్సిపల్ కమిషనర్ మోహన్.

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణ ప్రజల సహకారంతో మున్సిపల్ కు అవార్డు వచ్చిందని. పన్నులు చెల్లించడంలో పట్టణ ప్రజలు ఆశక్తి చూపెట్టడం సంతోషదాయకమని కమిషనర్ మోహన్ అన్నారు. 2024,2025 ఆర్థిక సంవత్సరానికి పన్నుల వసూళ్లలో పట్టణ మున్సిపల్ ఉత్తమ అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా.కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.అనంతరం రెవెన్యూ సిబ్బందిని బిల్ కలెక్టర్ లను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి , రెవెన్యూ ఆఫీసర్ మీర్జా అజ్మతుల్లా బెగ్, ఆర్. ఐ లు అక్షయ్, రాజేందర్, రమేష్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, సీనియర్ అసిస్టెంట్ లు, బిల్ కలెక్టర్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి కోసం భద్రాచలం వరకు మంథని నుంచి ఆర్టీసీ స్పెషల్ బస్సు

**సూర్య మంథని**



శ్రీ రామనవమి కళ్యాణోత్సవం కోసం మంథని నుండి భద్రాచలం వరకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి, ఆదివారం కల్యాణోత్సవం తర్వాత సాయంత్రం 4 గంటలకు తిరిగి మంథని కి బయలుదేరుతుందని పేర్కొన్నారు. దీనికి ఫుల్ టికెట్ 450 రూపాయలు హాఫ్ టికెట్ 225 రూపాయలు గా ఉంటుందని తెలియజేశారు. ఈ బస్సు ప్రయాణంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## గుర్తు తెలియని శవం కెనాల్ లో గుర్తింపు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని సబ్బితం వద్ద ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని శవంను బసంత్ నగర్ పోలీస్ లు గుర్తించారు. 45 వయస్సు కలిగిన వ్యక్తి నీటిలో కొట్టుకు వచ్చాడు. పోస్ట్ మార్టం నిమత్తం కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి అక్కడే భద్రపరి చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ పోలీసులు తెలిపారు.

## అంగన్ వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్ వాడి లను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, సిడిపిఓ సుగుణ లు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కుమ్మరివాడలోని అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రం పరిసరాల్లోని పిల్లలను కేంద్రంలో చేర్పించడానికి అంగన్ వాడి టీచర్లు కృషి చేయాలని, ఈ కేంద్రాల ద్వారా మంచి విద్యను అందిస్తున్న విషయాన్ని ప్రచారం చేయాలని అన్నారు. అంతేకాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న పొడి చెత్త సేకరణ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, అంగన్ వాడి సూపర్వైజర్లు పద్మ, రాజశ్రీ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కలిసి రావాలి

### - డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం సాంబయ్యపల్లె గ్రామంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " పాదయాత్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇప్పుడు రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపు ఇచ్చారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర




నిర్వహిస్తున్నరన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, వల్లాల కృష్ణహరి, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, మావురపు రాములు, కట్టెకోల లక్ష్మణ్, కొత్తపల్లి నవీన్, పెరుక శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య, చుప్ప శ్రీనివాస్, గన్ను సంతోష్ రెడ్డి, పత్తిపాక నరేష్, మారం శ్రీనివాస్ యాదవ్, జక్కుల అనిల్ కుమార్, గడమల్ల గంగారాం, ఈర్ల స్వామి, కూకట్ల రాజేష్, నల్లాల అఖిల్, లింగంపల్లి మల్లయ్య, కొత్తపల్లి కరుణాకర్, మాచర్ల జగన్, లింగంపల్లి శ్రీనివాస్, సందవేణి తిరుపతి, ఆవుల కనకయ్య, శశి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6 నుండి 12 వరకు బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల లో భాగంగా ఈనెల 6 నుండి 12 వరకు కరీంనగర్ బిజెపి శ్రేణులు చేపట్టాల్సిన 9 అభియాన్ ప్రోగ్రాం వివరాలను తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు శుక్రవారం రోజున ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున జిల్లాలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో , (మండలాలు, గ్రామాలు, పోలింగ్ బూత్ కేంద్రాలు ) కార్యకర్తల ఇళ్లలో పార్టీ జెండాను ఎగురవేసి, ఫోటోలు సెల్ఫీలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. 6 నుండి 12వ తేదీ వరకు పార్టీ



సూచించిన 9 అభియాన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలన్నారు. 1)దేవాలయం ,ఆస్పత్రులు, పాఠశాలలు లేదా వీధులలో స్వచ్ఛత అభియాన్ .2) వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు చెందిన పదిమంది లబ్దిదారుల నివాసాలను సందర్శించి , సంభాషించడం, 3) అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, పశు వైద్యశాల , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంచాయతీ కార్యాలయం లేదా ఏదైనా ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడం 4) సరస్సులు, చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు 5) బిజెపి జెండాలు పట్టుకుని పార్టీ కార్యకర్తలతో కలిసి అన్ని వీధుల్లో ఊరేగింపు 6) కుల పెద్దల ఇళ్ళ సందర్శన 7) సీనియర్ బిజెపి కార్యకర్తలు, ఎమర్జెన్సీ కాలంలో అరెస్ట్ అయిన వాళ్లకు, కర సేవకులకు సన్మానాలు 8) బూత్ కమిటీ సమావేశం 9) గ్రామస్తులు లేదా బస్తీ వాసులతో సాయంత్రం రచ్చబండ కార్యక్రమాలు చేపట్టాలని ఇట్టి ప్రకటన ద్వారా సంకినేని వెంకటేశ్వరరావు సూచించారు.

## గురుకులం లో మెరిసిన.. కోళ్లమద్ది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**- ఒకే తరగతి నుండి 15 మంది విద్యార్థులు ఎంపిక.**

**- జిల్లా స్థాయిలో 28వ ర్యాంక్ సాధించిన చిన్నపిడుగు విశ్వాణి..**

**- ప్రైవేటు పాఠశాల కి ధీటుగా విద్యాబోధనతోనే సాధ్యం.**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇటీవల నిర్వహిం చిన 5వ తరగతి ప్రవేశాలకు గురువారం ప్రకటిం చిన ఫలితాలలో 15 మంది విద్యార్థులు మొదటి జాబితాలోనే ఎంపిక కావడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల నుండి ఒకే తరగతి లోని 15మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట్ల కుమార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరిచారు.పాఠశాలలో కేవలం విద్యాబోధనే కాకుండా వివిధ ఉత్సవాలను వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆటపాటలతో ప్లే వే విధానం లో విద్యాబోధన కొనసాగడం జరుగుతుంది. ఇటీవలే పాఠశాల నుండి వరంగల్ కి విహారయాత్ర కి కూడా తీసుకు వెళ్లడం జరిగింది. ప్రైవేటు పాఠశాల కి ధీటుగా అన్ని రకాలుగా విద్యార్థుల అభివృద్ధి కి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం తో ఉపాధ్యాయులు వినూత్న భోధన తోనే సాధ్యం అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట్ల కుమార్ తెలిపారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, తంగళ్లపల్లి**

లక్ష్మీ పూర్ గ్రామం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంబించిన నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ



ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవేని చందు,రేషన్ డీలర్ మల్లారపు మార్త,నల్లగొండ లక్ష్మీరాజం, మిట్టపల్లి మల్లారెడ్డి,నందగిరి ఆంజనేయులు,జడ బాలకృష్ణ,రాజు,పసుల మారుతి,సునీత,రాణి తదితరులు పాల్గొన్నారు.



## గంభీరావుపేటలో తాగునీటి కోసం ఆందోళన..!

**- ఖాళీ బిందెలు బకెట్లతో నిరసన**

**- కామారెడ్డి -సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నా**

**సూర్య, గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోశుక్రవారం 8,9,10వ వార్డుల్లో నీరు రావడం లేదని తాగునీటి కోసం కాలనీ వాసులు ఆందోళన చేపట్టారు. కామారెడ్డి -సిద్దిపేట ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలు బకెట్లతో నిరసన వ్యక్తం చేశారు. వార్డుల్లో బోరు ఉన్న సరిపడా నీరు అందడం లేదని, మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి ఏండ్లు గడుస్తున్న చుక్క నీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగేందుకు నీటికోసం తల్లాడిల్లుతిన్న అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించిన స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈవో లక్ష్మణ్ అక్కడికి చేరుకొని నీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

**- 45 మంది ఉద్యోగాలకు ఎంపిక**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని డిగ్రీ కళాశాల



ప్రిన్సిపల్ విజయలక్ష్మితెలిపారు. ఈ జాబ్ మేళాలో పలు ప్రాంతాల నుంచి 120 మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ప్లేస్మెంట్ అధికారి జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్సు సౌజన్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించారు. పలు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 45 మందిని సెలెక్ట్ చేసి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ ధర్మపురి వాణి ఆంజనేయులు ఆది విష్ణు మనోహర్ శ్రీనివాస్ బిక్షమయ్య కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వీధుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల కార్యకర్తలు జై బాపు, జై భీమ్, జై స%శీ%విధాన్ అంటూ నినాదాలు చేశారు. రాజ్యాం గాన్ని రక్షించే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ అధ్యక్షులు మేకల తిరుపతి, మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, డిసిసి మాజీ అధికార ప్రతినిధి సొల్లు బాబు, రాధ, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గూడూరు స్వామి రెడ్డి, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, మాజీ ఉప సర్పంచ్ రామ్ శంకర్ గౌడ్, గంట కిరణ్ రెడ్డి, ఎండి. అఫ్సర్, రియాజ్, పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో నిర్వహించిన యు ఎం ఎల్ సీజన్ 9 క్రికెట్ టోర్నమెంట్ లో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాసరెడ్డి శుక్రవారం స్పాన్సర్ చేశారు. తుది పోరులో మొదటి బహుమతి సాధించిన మోతె మధు టీమ్,రెండవ బహుమతి సాధించిన పల్లె రమేష్ టీమ్ లకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, డైరెక్టర్ గరిగంటి కరుణాకర్, రోమాల రమేష్ ,దుబ్బసి బుచ్చయ్య, బూరుగు గంగన్న , రేండ్ల రాజిరెడ్డి ,రాచమల్ల భాస్కర్,ముద్దం నగేష్, బొల్లాడి శ్రీనివాసరెడ్డి ,మోతె నరసింహారెడ్డి, ఆళ్ల విజేందర్ దొంతుల శీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం.

### - కాంగ్రెస్ నేత దుద్దిల్ల శీను బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలి అని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ నేత దుద్దిల్ల శీను బాబు అన్నారు. ఏఐసీసీ టీపీసీసీ మరియు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వివిధ గ్రామాల్లో శీను బాబు విశ్వతంగా పర్యటించారు. గురువారం రాత్రి కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామాల లో శీను బాబు వీధిలో తిరుగుతూ విజయ్ బాబు జై భీమ్ జై సమిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ జై బాబు జై భీమ్ జై సమిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఆకుల ఓదెలు, జెమిని గౌడ్, గాండ్ల మోహన్ రాజు రెబల్, బిల్లా కృష్ణ, భద్రపు శంకర్, కుచన రవి, కోల నరసయ్య గౌడ్, చొప్పరి శేఖర్, లల్లు, ఇరుగు రాళ్ల శేఖర్, పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ–2 ఏరియాలోని వకీల్ పల్లి గనిలో సీనియర్ అసిస్టెంట్ గడ్డం సతీష్-జయశ్రీ కుమారుడు రేయాన్ష్ %శ్రీ% జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని



కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులను సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం , దాత గడ్డం సతీష్ జయశ్రీ లకు, అలాగే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్, బుడిగే క్రాంతి,పాశం శ్రీనివాస్, అంబటి చిరంజీవి, సంధి శ్రీనివాస్ రెడ్డి,కొట్టే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ, అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి

**సూర్య, వీణవంక**



దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి, రాజ్యాంగ ఉల్లంఘనకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందని, ఇది దేశ సమగ్రతకు భంగం వాటిల్లుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం వీణవంక మండలంలో చల్లూరు ఇప్పలపల్లి, ఎలబాక, గంగారం గ్రామాల్లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కల్వల రామచందర్, గోపు మల్లారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానపరిచారని, దీనికి క్షమాపణ చెప్పి, మంత్రి పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రతో గ్రామ, గ్రామాన, వాడ, వాడలా బిజెపి అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. దేశ సమగ్రతకు తామందరం కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. డప్పు చప్పుళ్ళతో వాడ, వాడలా తిరుగుతూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనట్టుగా రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్నామని, గ్రామాల్లో ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రభుత్వం పై ఏటా 2300కోట్ల రూపాయల భారం పడుతున్న పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్కటిగా పనులు చేస్తూ వస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతి రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పంజాల సతీష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్ గౌడ్, ఎండి. రషీద్, కోమల్ రెడ్డి, సంపత్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, పైడి కుమార్, మధుకర్ రెడ్డి, ఐలయ్య యాదవ్, పోలు లక్ష్మణ్, మధుసూదన్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, సోహెల్, ఎల్లవేన రమేష్, సదయ్య, వేల్పుల శంకర్, ఈదునూరి అనిల్, భాస్కర్, చింతల హరీష్ రెడ్డి, సతీష్ యాదవ్, విద్యాసాగర్, ఉపేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగరాజు, సదయ్య, గోపాల్ రెడ్డి, శీలం తిరపతి రెడ్డి, కుమార్, వీణవంక రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సూర్య - మానకొండూర్**



కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించడాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ మానకొండూర్ కాంగ్రెస్ నాయకులు జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను శుక్రవారం చేపట్టారు. మండల పరిధిలోని పచ్చునూరు,మద్దుకుంట, పోచంపల్లి, కెల్లేడు,రంగపేట, గ్రామాలలో పాదయాత్రను మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు .దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు సమన్యాయాన్ని పొందారన్నారు. రానున్న రోజుల్లో మహాత్మా గాంధీ ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి ముందు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు దేవేంద్ర ,నాయకులు రామిడి తిరుపతి,బుర్ర శ్రీధర్ గౌడ్,వందన రెడ్డి, మీస సత్యనారాయణ, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్ గౌడ్,కనకం అశోక్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,కొంద్ర సురేష్,బుర్ర రాజేందర్,కెక్కర్ల శ్రీనివాస్, సాయిరి దేవయ్య, గుడాల మహేందర్, కనకం రాకేష్, తాళ్లపల్లి నరేష్, బండి మల్లేశం,ఏగోలపు శ్రీనివాస్, వరహాల చారి, నాగిశెట్టి రాజయ్య,తోట శ్రీనివాస్,రామగిరి సంతోష్,రాపాక సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ

**సూర్య, హుజురాబాద్**



వాహనాలు నడిపే వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ సబ్ డివిజన్ లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హుజురాబాద్ సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో జరిపిన వాహన తని ఖీల్లో 16 మైనర్ డ్రైవింగ్‌తో పాటు నెంబర్ ప్లేట్ లేని సుమారు 67 వాహనాలను వరకు సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా వారి వెంట వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని అన్నారు. వాహనానికి నెంబర్ ప్లేట్ సరిగా లేకున్నా నెంబర్ ప్లేట్ల పై పిచ్చి రాతలు రాసిన వాహనాన్ని సీజ్ చేస్తామని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నెంబర్ ప్లేట్ ఉండాలని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వలన ఎన్నో ప్రమాదాల భారి నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. అలాగే మైనర్లకు డ్రైవింగ్ ఇస్తే వాహన యజమాని పై సెక్షన్ 181, 199(ఏ) కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించా రు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుం ట రూరల్ సిఐ కిషోర్, హుజురాబాద్ సిఐ జి. తిరుమల్ గౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి, పలువురు ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 టాపర్ కన్నం హరిణిని అభినందించిన ఉపాధ్యాయులు

**సూర్య కరీంనగర్ టౌన్**

గ్రూప్ వన్ ఫలితాలలో 55వ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయిన కరీంనగర్ పట్టణం 17వ డివిజన్ విద్యానగర్ కు చెందిన ఉపాధ్యాయులుకన్నం రమేష్, జ్యోతి దంపతుల కూతురు కన్నం హరిణిని విద్యానగర్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు మానువాడ శంకర్, పి ఆర్ టి యు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు దొమ్మాట కరుణాకర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగోని పరుశరాములు అభినందించి సన్మానించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ హరిణి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు.

# నాల్గవ రోజుకు చేరిన పవర్లూమ్ కార్మికుల సమ్మె

**సూర్య సిరిసిల్ల టౌన్**



పవర్లూమ్ వార్పింగ్ వైపని కార్మికుల సమ్మె నాల్గవ రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా బీవై నగర్ నుండి అంబేద్కర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ నాలుగు రోజుల నుండి కార్మికులు కూలి కొరకు పెద్ద ఎత్తున సమ్మె చేస్తుంటే ప్రజాప్రతినిధులు,అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని,యజమానులకైతే వారి సమస్యలను అధికారులు,ప్రజాప్రతినిధులు పరిష్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల అన్ని ప్రజా సంఘాలను,రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి,అన్నదాత గణేష్, సిరిమల సత్యం,కుమ్మరి కుంట కిషన్,నక్క దేవదాస్ పాల్గొన్నారు.

# కళాకారులకు డప్పులు పంపిణీ

**సూర్య - మానకొండూర్**



మండలంలోని ఊటూర్ గ్రామంలో డప్పు కళాకారులకు ఊటూరు మాజీ ఎంపీటీసీ గోపి మమత-శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేమిడి శ్రీనివాసరెడ్డిలు సుమారు రూ.20వేలతో 20 డప్పులను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళిత అభివృద్ధి కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో తోడ్పడుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పథకాలు, దళితుల కోసం మరెన్నో ప్రయోజనాలు చెపడుతాయానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొంగోని సునీల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పల్లెల లక్ష్మారెడ్డి, గోపు బుజంధర్ రెడ్డి, జంగా శ్రీధర్ రెడ్డి, జినుక అంజి, దొమ్మటి మల్లేష్, రామగిరి మల్లేష్, అంతడుపుల శేఖర్, కనుకుంట్ల నరసయ్య, గ్రామస్థాయి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిఎంను అభినందించిన డైరెక్టర్

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కార్పొరేట్ (హెచ్ ఆర్ డి) జిఎం గుంజపడుగు రఘుపతి ని డైరెక్టర్( ఆపరేషన్స్) ఎల్. వి. సూర్యనారాయణ అభినందించారు. కార్పొరేట్ (హెచ్ ఆర్ డి) జిఎంగా బాధ్యతలు చేపట్టిన గుంజపడుగు రఘుపతి శుక్రవారం డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్. వి.సూర్యనారాయణని మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. కరీంనగర్ నుండి హుజురాబాద్‌కు వస్తున్న ద్విచక్ర వాహనంను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విజన్ హై స్కూల్‌లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 10 వ తరగతి పరీక్షలు రాసి, పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో విద్యార్థులందరూ ఒక చక్కటి ప్రణాళికతో పై చదువులు చదివి క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని, తల్లిదండ్రులకు మీరు చదివిన విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలని, వారందరూ ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన ఆటపాటలు, నృత్యాలు అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెంకట్, మల్లయ్య ప్రిన్సిపాల్ రాజిరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలి

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ -రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి**

**-రేషన్ కార్డుల జారీ పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రేషన్ కార్డుల జారీ పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, మన జిల్లాలో ప్రజా పాలన, మీ సేవా, ఇతర మార్గాల ద్వారా రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన 30 వేల 977 దరఖాస్తులను ఆన్ లైన్ లో ఎంటర్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ కార్డు దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో విచారణ ప్రారంభించాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్ లకు పంపారని,



మనకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులైన వారితో ముసాయిదా జాబితా రూపొందించాలని, గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు తీసుకుని వాటిని పరిష్కరించి తుది జాబితా గ్రామసభల ద్వారా ఆమోదింప చేసుకుని రేషన్ కార్డు జారీ చేయాలని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో రేషన్ కార్డు జారే కావద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ప్రతినిధులు, పాల్గొన్నారు.

# సి.హెచ్.పి, బేస్ వర్క్ షాప్ ఉద్యోగులను అభినందించిన జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితోనే సాధించామని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా శుక్రవారం ఓ.సి.పి-1 ఉపరితల గనిలోని సి.హెచ్.పి, బేస్ వర్క్ షాప్ లలో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 104 శాతంతో 65.11 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడమే కాకుండా, 77.53 లక్షల టన్నుల బొగ్గును రవాణా



చేసినందుకు, అలాగే ఒకే రోజు సుమారు 31 వేల టన్నుల బొగ్గును రవాణాచేసి రికార్డు సృష్టించినందుకు గాను సి.హెచ్.పి. అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా బొగ్గు రవాణా చేయడంలో సి.హెచ్.పి, ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని అన్నారు.తదుపరి బేస్ వర్క్ షాప్ లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో భాగంగా ఎప్పటికప్పుడూ భారీ యంత్రాలను మరమ్మతులు చేసి, అందుబాటులో ఉంచేందుకు కృషి చేసిన బేస్ వర్క్ షాప్ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. బొగ్గు ఉత్పత్తి చేయడంలో భారీ యంత్రాల వినియోగం, వాటిని మరమ్మతులు చేసి, అందుబాటులో ఉంచడం చాలా ముఖ్యమని అన్నారు. ఇందుకు కృషి చేసిన కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డిజియం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు జి.వి.సత్య నారాయణ, నజీర్ అహ్మద్, పిట్ సెక్రటరీలు జి.శ్రీనివాస్, కిషన్ నాయక్, పూర్ణాకర్, జె.దామోదర్ రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముస్త్యాలలో కాంగ్రెస్ సంవిధాన్ పాదయాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం ము స్త్యాల గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య పూలమాల వేశారు. ఏఐసీసీ, టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పాద యాత్ర నిర్వహించారు. గ్రామములో వీధుల్లో తిరుగుతూ -జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుందిళ్ళ కృష్ణ, గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, విజేందర్, నాయకులు విజేందర్ రెడ్డి ,పోతరాజు, రామగిరి పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సుందిల్ల సురేష్, మాజీ వార్డ్ మెంబెర్ రక్షిత్, సుందిల్ల రాము, రామగిరి రాజనర్సు, కంది శ్రీనివాస్, పిట్టల మల్లేశ్, పుల్లయ్య పోతం నవీన్, గోషిక రవి, కన్నం సంపత్, శ్యామ్ సుందర్, ఆత్మకూరి తిరుపతి, సదానందం సుందిల్ల రాజు, విజయ్ చిట్యారి ప్రవీణ్, మొగిలి పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన సింగిల్విండో ఛైర్మన్

**సూర్య ధర్మారం**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రామయ్య పల్లి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శుక్రవారం నాడు పెద్దపల్లి ఫ్యాక్స్ చైర్మన్ల జిల్లా ఫోరం అధ్యక్షుడు ముత్యాల బలరాం రెడ్డి ముఖ్య




అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం లోని హనుమాన్ దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయన వెంట బిఆర్ఎస్ నాయకులు మిట్ట తిరుపతి గూడూరు లక్ష్మణ్ మూలమల్లేశం గౌడ్ మూల బాలయ్య గౌడ్ కొమ్మ మహేష్ మార్క ప్రవీణ్ ఉయ్యాల శ్రీనివాస్ బత్తినీ సతీష్ మార్క్ స్వామి కొండపర్తి వినోద్ ఉయ్యాల సంజీవ్ .. తదితరులు పాల్గొన్నారు

## కంఫర్ట్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో శుక్రవారం యుకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా



జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల -వ్యవస్థాపకులు వినయ్ సౌమ్య మాట్లాడుతూ చిన్నారులను భావి భరత పట్టభద్రులుగా చూసి తల్లిదండ్రులు ఎంతో ఆనందిస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల చిన్నారుల్లో స్ఫూర్తి, పట్టుదల పెరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. పిల్లలకు పట్టాలు అందించి వారిని అభినందించారు. ఈ వేడుకలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కుమార్, పర్వీన్, జోతు, భారతి, లక్ష్మి, సంధ్య, వసంత, సౌభన్య, కవిత, మౌనిక, విజయలక్ష్మి, శిరీష, రవళి, చంద్రలేఖ, రజిత, సలేహబేగం, స్పందన లు పాల్గొన్నారు .

## నేడు గోదావఖని లో పుట్ట నారాయణ వర్ధంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన సింగరేణి అర్జీ-1లోని 6 ఇంక్లయిన్ కోల్ ఫిల్లర్ గా పని చేస్తున్న కార్మికుడు అమరుడు స్వర్గీయ పుట్ట నారాయణ 47వ, వర్ధంతి శనివారం సాయంత్రం 6.00 గంటలకు గోదావరిఖనిలోని స్నేహ సాహితీ గ్రంధాలయం లో నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యుడు పుట్ట రాజన్న ప్రకటనలో తెలిపారు. తన సోదరుడు పుట్ట నారాయణ 6వ గనిలో మొదటి షిఫ్టు అనంతరం గోదావరిఖనిలోని సింగరేణి సూపర్ బజార్ ఏరియా కు వస్తున్న క్రమంలో ఆనాడు ఆ ప్రదేశంలో హైద్రాబాద్ లో జరిగిన రమి జాభి ఘటన పై 1978 ఏప్రిల్ 4న ప్రజలు నిరసన గా ఆందోళన చేపట్టగా నిరసన కారులను చెదారగొట్టే క్రమం లో పోలీసులు జరిపిన కాల్పుల్లో మృతి చెందినట్లు తెలిపారు. ఆయన అమరత్వాన్ని పురస్కరించుకొని "47వ వర్ధంతి కార్యక్రమం లో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాల వారు, అభ్యుదయవాదులు, కార్మికులు, కళాకారులు మరియు కార్మిక నాయకులందరూ ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన (హెచ్.ఆర్.డి) జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



నూతనంగా బాధ్యతలు స్వీకరి ంచిన జి.ఎం (హెచ్.ఆర్.డి) కార్పొరేట్ జి.రఘుపతి మంద మర్రి ఏరియాను సంద ర్శించిన సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాల యంలో మందమర్రి ఏరియా జి.ఎం జి.దేవేందర్ మరియు ఏరియా సీనియర్ అధికారులు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా యొక్క స్థితిగతులను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, డీ.జీ.ఎం ఐ.ఈ.డి రాజన్న, డీ.జీ.ఎం ఆర్.వి.ఎస్ ఆర్.కే ప్రసాద్, డివైపిఎం మైత్రేయ బందు, ఐ.టీ సీనియర్ ప్రోగ్రామర్ రవి పాల్గొన్నారు.

## మంత్రికి వినతి పత్రం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



లొంక కేసారం గ్రామ అభివృద్ధి కొరకై రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరగోణి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. గ్రామానికి సంబంధించిన రోడ్లు, ఆర్వో వాటర్ ప్లాంట్, సోలార్ విద్యుత్ దీపాలతో పాటు తదితర అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.లొంక కేసారం గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచి రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని తెలిపినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, రమేష్ కన్న , ఇరుగురాళ్ళ రవి పాల్గొన్నారు


## రాబోయే లోకల్ బాడి ఎన్నికల్లో యువతకు అవకాశాలు.

**- యువజన కాంగ్రెస్ జిల్లా పాత కమిటీలు రద్దు**

**- త్వరలో నూతన కమిటీల ఏర్పాటు ఇరికి మహేష్**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

పెద్దపలి జిల్లా ఇంచార్జీ మేకల సాయి కుమార్ రెడ్డి, తాటిపత్రి వినూత్న రెడ్డి రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు మంచి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు అలాగే శాసనసభ్యుడు కార్యలయంలో ఒక ప్రకటనలో జిల్లాలోని పాత జిల్లా, మండల, పట్టణ, గ్రామం,కమిటీలను రద్దు చేస్తూ తీర్మానం జారిచేయడం జరిగింది త్వరలో కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని జిల్లా అధ్యక్షుడు బోకురి అవినాష్, ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్, పెద్దపలి అసెంబ్లీ అధ్యక్షుడు నరేష్, రామగుండం అసెంబ్లీ అధ్యక్షుడు నజీమోదిన్, మండల,గ్రామం శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

### - ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

శుక్రవారం మంథని మండల కేంద్రంలోని శివ కిరణ్ గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకొని దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి అందరూ తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభవయ్యిందని తెలిపారు. గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం



వినియోగాన్ని పెంచడానికి మరియు దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు బాగ స్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కారిస్తామని, లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400 రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డు దారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాభితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి. వేణు, పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల డిఎం, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ, పరిశ్రమల శాఖ జిఎం, మంథని డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు. కేడీసీసీ చైర్మన్లు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## వంట చేస్తుండగా పేలిన గ్యాస్ సిలిండర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని భోజన్నపేట గ్రామంలో బాలసాని నిర్మల వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటన చోటచేసుకుంది. బాలసాని సమ్మయ్య తెలిపిన వివరాల మేరకు రోజువారిలా గ్యాస్ సిలిండర్ పై వంట చేస్తుండగా సిలిండర్ పేలి ఒకేసారి పెద్ద శబ్దం వినిపించింది. ఇంటి పైకప్పు రేకులు పగిలి పోయాయి. ఎవరికి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయిందని అన్నారు.



## మా సేవకు ఆర్టీసీలో గుర్తింపు ఏది...!?

### - డిపో గేటు ముందు రిటైర్డ్ కార్మికుల ధర్నా

**సూర్య, హుజురాబాద్**

సుమారు 40 ఏళ్ల పాటు ఉద్యోగులుగా సంస్థకు సేవ చేస్తే, రిటైర్ తర్వాత మా సేవకు గుర్తింపు ఏది అంటూ శుక్రవారం హుజురాబాద్ ఆర్టీసీ బస్ డిపో గేట్ ముందు రిటైర్డ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో సవరించిన రెండు పే స్కేలు ఏరియర్స్, డిఏ ఏరియర్స్ ఇంకా రాలేదని అన్నారు. 2022 నుంచి అందవలసిన లీవ్ ఇన్కాస్మెంటు బకాయిలు రావాల్సి ఉందన్నారు. సూపర్ లగ్జరీలలో వృద్ధులైన భార్యా, భర్తలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రిటైర్ మెంట్ కార్మికులు మరణిస్తే దహన సంస్కారాలకు అదే రోజు 30 వేల రూపాయలు అందించాలని, 40 ఏళ్లు ప్రజలకు సేవలందించిన రిటైర్ అయిన వృద్ధ కార్మికులను అనారోగ్యంకు గురైతే వారిని ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసి ఎండి. సజ్జనార్ కు, ఆర్టీసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కార్మికులు వివిఆర్ రెడ్డి, ఎల్. సారయ్య, శుభ వర్ధన్, ప్రభాకర్ రెడ్డి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, పిఎల్ రావు, వీడిరెడ్డి, పిఎస్ రెడ్డి, ఈవిఆర్ నర్సయ్య, జిఎం రెడ్డి, వెంకటస్వామి, అప్పని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అచీవర్ అవార్డు పొందిన కమిషనర్ సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలులో అత్యుత్తమ పనితనం చూపి రాష్ట్రంలో మొదటి స్థానం నిలిచిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్యకు హైదరాబాద్ లో అచీవర్ అవార్డు లభించింది. గురువారం రాత్రి హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రాష్ట్రస్థాయిలో ఆస్తి పన్ను వసూలు విషయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసినందుకుగాను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు సిడిఎంఏ శ్రీదేవి ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటి ఆస్తిపన్ను వసూలులో మొదటి స్థానం పొందేందుకు సహకరించిన మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో హుజురాబాద్ ను మొదటి స్థానంలో నిలిపే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కమిషనర్ కు అచీవర్ అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మేనేజర్ భూపాల్ రెడ్డి, సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.

## కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని మైతాపూర్ నుండి జోగిని పల్లి రోడ్ లో మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి మరమ్మతుల పనులను మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల ప్రజలు బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలని కోరగా, వెంటనే స్పందించిన జీవన్ రెడ్డి పనులను పూర్తి చేయిస్తానని తెలిపారు.అలాగే మైతాపూర్ గ్రామంలో లింగారెడ్డి అనే వ్యక్తి కి ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స జరగగా వారి నివాసంలో కలిసి,వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి,నాయకులు తలారి రాజేష్, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



## ఏం సి హెచ్ లో అరుదైన శస్త్ర చికిత్సలు..

### - వైద్య బృందాన్ని అభినందించిన కలెక్టర్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు అరుదైన శాస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. క్రిటికల్ కేర్ ఆపరేషన్లను సమర్థవంతంగా చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోగల గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో రెండు రోజుల క్రితం క్రిటికల్ కేర్ ఆపరేషన్ చేయగా గురువారం రాత్రి ట్విన్స్ డెలివరీ చేశారు. మండలం లోని బొంపల్లి గ్రామానికి చెందిన అరికెళ్ల మేఘన డెలివరీ కోసం పెద్దపల్లి ఎంసీహెచ్ లో చేరింది. అయితే గర్భంలో ట్విన్స్ ఉండటంతో వైద్యులు పాపల ఊపిరితిత్తుల పరిణతి కోసం మెరుగైన చికిత్స అందించారు. గురు వారం సాయంత్రం మేఘనకు పెయిన్స్ రాగా అప్రమత్తమైన వైద్య బృందం చికిత్స అందించి సుఖ ప్రసవం చేయగా ఒక పాప ఒక బాబుకు జన్మని చ్చింది. చిన్నారులను పిల్లల డాక్టర్ పరీక్షలు నిర్వహించినా అనంతరం సురక్షితంగా తల్లి ఒడిలోకి చేర్చారు. క్రిటికల్ ఆపరేషన్ ను విజయ వంతంగా నిర్వహించిన వైద్యులు డా. ప్రియాంక, డా. కృష్ణవేణి, డా. సంధ్య లను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డి సి హెచ్ ఎస్ కొండ శ్రీధర్ లు ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వా సుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని ఎం సి హెచ్ లో ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని జిల్లా ప్రజలు క్రిటికల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ శ్రీధర్ కోరారు.

## అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగినది. ఇందులో మహిళా ఆరోగ్యం గురించి మహిళలకు అవగాహన కల్పించడం జరిగినది. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు పొందే ఆహారం గురించి తల్లులకు అవగాహన కల్పించనైనది ఇందులో భాగంగా ప్రీస్కూల్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగినది .పిల్లల కృత్యాలు తల్లిదండ్రుల ముందు కృత్యాలు చేయడం జరిగినది. అసెస్మెంట్ కార్డు ఇవ్వడం జరిగినది పిల్లల బరువులు ఎత్తులు చూడడం జరిగినది. తల్లులకు అవగాహన కలిగించడం జరిగినది. ప్రీస్కూల్ మేళా కూడా నిర్వహించడం జరిగినది. ఇందులో గ్రామ సెక్రెటరీ ఐసిడిఎస్ సూపర్వైజర్ సుల్తానా ప్రథమ్, ఎన్జీవో మహేందర్, తల్లులు తండ్రులు, పిల్లల తల్లితండ్రులు, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, అంగన్వాడి ఆయా, పిల్లలు పాల్గొనడం జరిగినది.

## కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంశుక్రవారం చిన్న జయంతి ఉత్సవాలపై అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి పరిశీలించారు. ఈనెల 11న ప్రారంభమయ్యే చిన్న జయంతి ఉత్సవాలు 13 వరకు జరగబోయే ఉత్సవాలపై ఎమ్మెల్యే సత్యం ఆలయ కార్యనిర్వహణ అధికారి తో కలిసి ఆలయ సమావేశం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత అన్ని శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేసి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొండగట్టు పై అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తహసీల్దార్ మునీందర్ ఎంపీడీవో స్వాతి సిఐ నీలం రవి ఎస్సై నరేష్ కుమార్ ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాజీ జడ్పిటిసి దారం ఆదిరెడ్డి మల్యాల మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి ముత్యం శంకర్ గౌడ్ శనిగరపు తిరుపతి మ్యాక లక్ష్మణ ముత్యాల నరసింహ రెడ్డి తాళ్ల హరినాథ్ నేరెళ్ల సతీష్ రెడ్డి కోలకాని మారుతి నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వీడ్కోలు సమావేశం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఉత్తమమైన విద్యార్థులను అందించేందుకు పాఠశాలలో కృషి జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు బి. వీరన్న నాయక్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఏపిసి చైర్ పర్సన్ సరిత, హెచ్ఎం లు మహేంద్ర రెడ్డి, రజనీ, పంచాయతీ సెక్రటరీ, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

## - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
## -13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా
## - నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి
## -సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని






మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని 578 రేషన్ దుకాణాలకు 5571.80 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరాకు గాను, 5,527.04 (99.2%) మెట్రిక్ టన్నుల సన్న బియ్యం జిల్లాలోని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపంపిణీ నిరుపేద లబ్ధిదారుని ఇంటిలో భోజనం చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజాపంపిణీ ద్వారా పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 15 వ తేదీ లోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే గర్భిణీలకు,పిల్లలకు ఆరోగ్యం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామం అంగన్వాడి కేంద్రం లో రాయికల్ సెక్టర్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసి, పిల్లలకు బరువులు,ఎత్తులు, కొలతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ,పోషకాహారం గురించి చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు,పండ్లు మిల్లెట్స్ గూర్చి వాటి యొక్క ప్రాముఖ్యత, పోషక విలువల గూర్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, ఆయా లక్ష్మి, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో అవార్డు..మున్సిపల్ కమిషనర్ మోహన్.

**సూర్య మెట్పల్లి:-**

పట్టణ ప్రజల సహకారంతో మున్సిపల్ కు అవార్డు వచ్చిం దని. పన్నులు చెల్లించడంలో పట్టణ ప్రజలు ఆశక్తి చూపె ట్టడం సంతోషదాయకమని కమిషనర్ మోహన్ అన్నారు. 2024,2025 ఆర్థిక సంవత్సరానికి పన్నుల వసూళ్లలో పట్టణ మున్సిపల్ ఉత్తమ అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా.కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.అనంతరం రెవెన్యూ సిబ్బందిని బిల్ కలెక్టర్ లను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి , రెవెన్యూ ఆఫీసర్ మీర్జా అజ్మతుల్లా బెగ్, ఆర్. ఐ లు అక్షయ్, రాజేందర్, రమేష్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, సీనియర్ అసిస్టెంట్ లు, బిల్ కలెక్టర్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి కోసం భద్రాచలం వరకు మంథని నుంచి ఆర్టీసీ స్పెషల్ బస్సు

**సూర్య మంథని**

శ్రీ రామనవమి కళ్యాణోత్సం కోసం మంథని నుండి భద్రాచలం వరకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి, ఆదివారం కల్యాణోత్సవం తర్వాత సాయంత్రం 4 గంటలకు తిరిగి మంథని కి బయలుదేరుతుందని పేర్కొన్నారు. దీనికి ఫుల్ టికెట్ 450 రూపాయలు హాఫ్ టికెట్ 225 రూపాయలు గా ఉంటుందని తెలియజేశారు.

## గుర్తు తెలియని శవం కెనాల్ లో గుర్తింపు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని సబ్బితం వద్ద ఎస్సారెస్పీ కెనాల్లో గుర్తు తెలియని శవంను బసంత్ నగర్ పోలీస్ లు గుర్తించారు. 45 వయస్సు కలిగిన వ్యక్తి నీటిలో కొట్టుకు వచ్చాడు. పోస్ట్ మార్టం నిమత్తం కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి అక్కడే భద్రపరి చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ పోలీసులు తెలిపారు.

## అంగన్ వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్ వాడి లను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, సిడిపిఓ సుగుణ లు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కుమ్మరివాడలోని అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రం పరిసరాల్లోని పిల్లలను కేంద్రంలో చేర్పించడానికి అంగన్ వాడి టీచర్లు కృషి చేయాలని, ఈ కేంద్రాల ద్వారా మంచి విద్యను అందిస్తున్న విషయాన్ని ప్రచారం చేయాలని అన్నారు. అంతేకాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న పొడి చెత్త సేకరణ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, అంగన్ వాడి సూపర్వైజర్లు పద్మ, రాజశ్రీ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అచీవర్ అవార్డు పొందిన కమిషనర్ సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలులో అత్యుత్తమ పనితనం చూపి రాష్ట్రంలో మొదటి స్థానం నిలిచిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్యకు హైదరాబాద్ లో అచీవర్ అవార్డు లభించింది. గురువారం రాత్రి హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రాష్ట్రస్థాయిలో ఆస్తి పన్ను వసూలు విషయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసినందుకుగాను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు సిడిఎంఏ శ్రీదేవి ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటి ఆస్తిపన్ను వసూలులో మొదటి స్థానం పొందేందుకు సహకరించిన మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో హుజురాబాద్ ను మొదటి స్థానంలో నిలిపే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.



## అడిషనల్ కలెక్టర్ ను సన్మానించిన టీజీవో అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా చందర్ నాయక్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం టీజీవో అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జెడ్పి సీఈవోగా విధులు నిర్వహించిన చందర్ నాయక్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కు టి జి ఓ డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టి జి ఓ జిల్లా కార్యదర్శి సాయిరెడ్డి, కోశాధికారి భూమయ్య, సభ్యులు శశిధర్, ఠాకుర్ తదితరులు పాల్గొన్నారు




## గురుకుల ప్రవేశపరీక్షలో 100 శాతం అర్హత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ ప్రాథమిక పాఠశాల నుండి 100 శాతం విద్యార్థులు గురుకులం పాఠశాలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మెరుగు రాజమౌళి తెలిపారు. ఇందులో 8 మంది విద్యార్థులు అనగా గడ్డి సాకేత్ ,అవునూరి శ్రీకర్, అవునూరి శశివర్ధన్, మారం మనీ రిత్విక్, గరిగంటి అక్షయ, కారుపాకల సహస్ర, బొంతల సాత్వి, చెన్నూరి రితిక ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఏఏపిసి చైర్మన్ అవునూరి లలిత, ప్రధాన ఉపాధ్యాయులు రాజమౌళి, ఉపాధ్యాయులు మమత, సమత, తదితరులు అభినందించారు. ఫిబ్రవరి 23న జరిగిన టీజీ టెట్ పరీక్షల్లో 8 మందిలో ఎనిమిదికి ఎనిమిది మంది ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు.

## వంట చేస్తుండగా పేలిన గ్యాస్ సిలిండర్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని భోజన్నపేట గ్రామంలో బాలసాని నిర్మల వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటన చోటచేసుకుంది. బాలసాని సమ్మయ్య తెలిపిన వివరాల మేరకు రోజువారిలా గ్యాస్ సిలిండర్ పై వంట చేస్తుండగా సిలిండర్ పేలి ఒకేసారి పెద్ద శబ్దం వినిపించింది. ఇంటి పైకప్పు రేకులు పగిలి పోయాయి. ఎవరికి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయిందని అన్నారు.

## మా సేవకు ఆర్టీసీలో గుర్తింపు ఏది...!?

### - డిపో గేటు ముందు రిటైర్డ్ కార్మికుల ధర్నా

**సూర్య, హుజురాబాద్**

సుమారు 40 ఏళ్ల పాటు ఉద్యోగులుగా సంస్థకు సేవ చేస్తే, రిటైర్ తర్వాత మా సేవకు గుర్తింపు ఏది అంటూ శుక్రవారం హుజురాబాద్ ఆర్టీసీ బస్ డిపో గేట్ ముందు రిటైర్డ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో సవరించిన రెండు పే స్కేలు ఏరియర్స్, డిఏ ఏరియర్స్ ఇంకా రాలేదని అన్నారు. 2022 నుంచి అందవలసిన లీవ్ ఇన్క్యాస్మెంటు బకాయిలు రావాల్సి ఉందన్నారు. సూపర్ లగ్జరీలలో వృద్ధులైన భార్యా, భర్తలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రిటైర్ మెంట్ కార్మికులు మరణిస్తే దహన సంస్కారాలకు అదే రోజు 30 వేల రూపాయలు అందించాలని, 40 ఏళ్లు ప్రజలకు సేవలందించిన రిటైర్ అయిన వృద్ధ కార్మికులను అనారోగ్యంకు గురైతే వారిని ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసి ఎండి. సజ్జనార్ కు, ఆర్టీసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కార్మికులు వివిఆర్ రెడ్డి, ఎల్. సారయ్య, శుభ వర్ధన్, ప్రభాకర్ రెడ్డి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, పిఎల్ రావు, వీడిరెడ్డి, పిఎస్ రెడ్డి, ఈవిఆర్ నర్సయ్య, జిఎం రెడ్డి, వెంకటస్వామి, అప్పని నారాయణ తదితరులు పాల్గొన్నారు.